RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 09 అక్టోంబర్ 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:113

# చలో లోక్ భవన్ ముట్టడి ఉద్రిక్తత

**ఓటర్ల సవరణలో అక్రమాలను నిరసిస్తూ భారీ ఆందోళన**

**సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలనీ డిమాండ్**



లోక్ భవన్ వద్ద నిరసన తెలుపుతున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ , దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్ లను అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు

హైదరాబాద్: ఓటర్ల సవరణ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్ భవన్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది.

నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్ భవన్ వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం లోక్ భవన్ వద్ద నిరసనకు దిగిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.





ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకుంటున్నాయనే అనుమానాలు ప్రజల్లో నెలకొన్నాయని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని పేర్కొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని జాబితాలో అవకతవకలకు తావులేకుండా పారదర్శకమైన ప్రక్రియను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహించి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని మంత్రి స్పష్టం చేశారు.

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి ఎంపీలను అరెస్ట్ చేయడం పూర్తిగా అక్రమం, అప్రజాస్వామికం అని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు.

ప్రజల ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, ఓటర్ల కోరారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు

# నాడు సైమన్ గో బ్యాక్.. నేడు మోదీ గో బ్యాక్!

**13 కోట్ల ఓట్లు ఏమయ్యాయి?**

**ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ కోసం, కాంగ్రెస్ కార్యకర్తల కోసం జరుగుతున్న నిరసన కాదు. ఈ దేశ ప్రజల కోసం జరుగుతున్న పోరాటం.



మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి మన అమరవీరులు ఈ దేశం కోసం పోరాడి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు పేదలకు, ధనికులకు, అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించారు. దీనివల్ల సామాన్య ప్రజలు తమకు కావలసిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం దక్కింది.



కానీ నరేంద్ర మోదీ, జ్ఞానేష్ కుమార్ కలిసి పేద ప్రజల ఓటు హక్కును తొలగించడానికి ప్రయత్నిస్తున్నారు. మతం పేరుతో, కులం పేరుతో, ప్రాంతం పేరుతో, భాష పేరుతో విభజించి నరేంద్ర మోదీ ప్రభుత్వం నడుపుతున్నారు. ఈడీ, ఇన్కమ్ టాక్స్, సీబీఐ ఏవీ తమను కాపాడలేవని వారికి అర్థమైంది. అందుకే మోదీని ఓడించడానికి సిద్ధంగా ఉన్న దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనారిటీల ఓట్లను తొలగించాలని చూస్తున్నారు.

నేను మోదీ ని, జ్ఞానేష్ కుమార్ ని ఒకటే అడుగుతున్నా... దేశంలో జనాభా పెరుగుతోంది, మరి 13 కోట్ల ఓట్లు ఎలా తగ్గాయి? 2014లో 81 కోట్ల ఓట్లు, 2019లో 91 కోట్లు, 2024లో 97 కోట్ల ఓట్లు ఉంటే... ఇప్పుడు 13 కోట్ల ఓట్లు ఎలా తీసేశారు? జనాభా 140 కోట్లకు పెరిగినప్పుడు ఓట్లు ఎలా తగ్గుతాయి? దీనికి మీరు సమాధానం చెప్పాలి.

అందుకే దేశ ప్రజలంతా రోడ్ల మీదకు వచ్చి మోదీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఇది కేవలం కాంగ్రెస్ నిరసన కాదు, ఇది ఇండియా కూటమి నిరసన కాదు... ఇది ఈ దేశ పేద ప్రజల ఉద్యమం.

అందుకే నేను మోదీ ని కోరుతున్నా... వెంటనే జ్ఞానేష్ కుమార్‌ను తొలగించండి, లేదంటే మీరు సింహాసనాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది.

జయప్రకాష్ నారాయణ్ చెప్పినట్లు 'సంపూర్ణ క్రాంతి' తరహాలో... మోదీ సింహాసనం ఖాళీ చేయండి, లేదంటే ప్రజలే మిమ్మల్ని దించుతారు.

# ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం

**మోదీ ప్రభుత్వంపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తీవ్ర ఆరోపణలు**



తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై ఏకంగా 92 లక్షల ఓట్లను తొలగించాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉండటానికి మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ప్రజలు ఇప్పటికైనా మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. దేశవ్యాప్తంగా యథేచ్ఛగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. "బీహార్, పశ్చిమ బెంగాల్ తర్వాత ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తెలంగాణను టార్గెట్ చేసింది. మోదీ, అమిత్ షా పాలనలో గత 12 ఏళ్లలో ప్రజలకు ఏమైనా మేలు జరిగిందా అని ఆలోచించుకోవాలి" అని ఆయన అన్నారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగానే నిరసన తెలుపుతున్నామని స్పష్టం చేశారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన్ను పదవి నుంచి తొలగించే వరకు తమ ఉద్యమం ఆగదని తేల్చి చెప్పారు. మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ.. రాష్ట్రాభివృద్ధిపై కీలక వినతులు

వార్తా 2 లో



# ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం.. ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

వార్తా 2 లో

ప్రజాబలం

09 అక్టోబర్ 2026 శుక్రవారం

# ఈసీ వర్సెస్ సుప్రీం

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల వ్యవస్థనే ఇబ్బందుల్లోకి నెట్టారు. ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై దేశంలో ప్రస్తుతం తీవ్రమైన రాజకీయ మరియు న్యాయపరమైన వివాదం నడుస్తోంది. ఆయనకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు, కొంతమంది పౌర సమాజ కార్యకర్తలు ఆరోపణలు గుప్పిస్తుండగా, కోర్టులలో కూడా పిటిషన్లు దాఖలయ్యాయి.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ , సెంట్రలైజ్డ్ సాఫ్ట్‌వేర్ విధానాల వల్ల లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుండి తొలగించారంటూ ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఎన్నికల సంఘం నిర్ణయాల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, మిగిలిన కమిషనర్ల అభ్యంతరాలను పక్కనబెట్టారని కొందరు మాజీ బ్యూరోక్రాట్లు, కార్యకర్తలు ఆరోపిస్తూ ఆయనకు "పబ్లిక్ ఇంపీచ్‌మెంట్ నోటీస్" పంపేందుకు ప్రయత్నించారు.జ్ఞానేశ్ కుమార్ ను సీఈసీ పదవి నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలంటూ దాఖలైన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత సంస్థ చట్టానికి లోబడే పనిచేస్తుందని కోర్టు వ్యాఖ్యానించింది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలను సమీక్షించడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది.మరొకవైపు కేంద్ర ఎన్నికల సంఘం తమపై వస్తున్న అంతర్గత విభేదాల వార్తలను ఖండించింది. గత ఏడాది కాలంగా తీసుకున్న నిర్ణయాలన్నీ కమిషనర్లందరి సమ్మతితో ఏకగ్రీవంగానే జరిగాయని స్పష్టం చేసింది.అలాగే పారదర్శకతను పెంచేందుకు వీలుగా సమావేశాల అజెండాలను ముందే పంచుకోవడం, మినిట్స్ విడుదల చేయడం వంటి కొత్త మార్పులను కూడా ఈసీ ప్రకటించింభారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ సాఎఖీ ప్రక్రియలో భాగంగా దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓటర్ల పేర్లను తొలగించడం, ఫారమ్-6 నిబంధనలలో మార్పులు చేయడం వంటి కీలక నిర్ణయాలను మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి లు వ్యతిరేకించినప్పటికీ, జ్ఞానేశ్ కుమార్ ఒంటెత్తు పోకడలతో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. దాదాపు 14 సార్లు సహచర కమిషనర్లు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు నివేదికలు వెల్లడించాయి. ఫారం 6 వివాదం ముదురుతోంది. ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాలు ఏకపక్షంగా ఉంటే వాటిని రద్దు చేస్తామని తాజాగా సుప్రీం కోర్టు చేసిన హెచ్చరికలతో ఈసీ చిక్కుల్లో పడింది. ఫారం-6 సవరణలను తాము ఆమోదించలేదని, అవి చట్టవ్యతిరేకంగా ఉంటే రద్దు చేస్తామని నిన్న (సోమవారం) సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఫారం-6ను కొత్త ఓటర్ల నమోదు కోసం వినియోగిస్తారు. అయితే దీనిలో ఏకపక్షంగా సవరణలు చేశారని దేశవ్యాప్తంగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేవారు ఫారం 6లో.. గత ఎస్ఐఆర్‌లో తమ పేరు/ తల్లిదండ్రుల పేరు/ తాత, నానమ్మల పేరు ఉందా అన్న విషయం తెలపాలంటూ ఈసీ సాఫ్ట్‌వేర్‌లో మార్పు చేశారంటూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై సుప్రీం కోర్టు ఘాటుగా స్పందించింది. ఆ సవరణలను తాము ఆమోదించలేదని స్పష్టం చేసింది.మరోవైపు ఫారం-6 ఎలాంటి సవరణలూ చేయలేదని ఎన్నికల సంఘం కోర్టులో వాదించింది. తాము అదనంగా ఒక డిక్లరేషన్‌ను సమర్పించాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పింది. పైగా ఈ మార్పులను బిహార్ 'సర్'పై ఇచ్చిన మే నెల తీర్పులో సుప్రీం కోర్టు కూడా సమర్థించిందని తెలిపింది.కాగా.. ఈసీఐ అధికారిక పోర్టల్‌లో ఫారం-6కు దరఖాస్తు చేసుకోవాలంటే ఈ అదనపు డిక్లరేషన్ తప్పనిసరిగా జతచేయాలి. ఇందుకోసం ఆ పోర్టల్‌లో 'ఫిల్ ఫారం-6', 'ఫిల్ డిక్లరేషన్' అని రెండు ఆప్షన్లు ఉంటాయి. ఇప్పుడు దీనిపై వివాదం రాజుకోవడంతో డిక్లరేషన్ ఆప్షన్‌ను ఈసీ తొలగించింది. ఇప్పుడు దీన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది, ఎవరి ఆదేశాలతో ఆ పత్రాన్ని తప్పనిసరి చేశారని ప్రశ్నిస్తోంది. ఈ నేపథ్యంలో ఈసీ పలు న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంది.ఈ వ్యవహారం అధికార పక్షానికి లబ్ధి చేకూర్చేలా ఉందంటూ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ సహా ఇండి కూటమి నేతలు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం కొట్టిపారేసింది. ఒక బహుళ సభ్యుల కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం సహజమని, అంతిమ నిర్ణయాలు ఏకాభిప్రాయంతోనే జరిగాయని వివరణ ఇచ్చింది. మరో వైపు ఏఐఎంఐఎం ప్రెసిడెంట్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ విషయంపై స్పందించారు. ఫామ్ 7 దరఖాస్తుల పేరుతో ఓట్లు తొలగించాలని చూస్తే పెద్దఎత్తున ఆందోళనలకు దిగుమతామని హెచ్చరించారు. ఫామ్ 7 పేరుతో తప్పుడు దరఖాస్తులు లేదా అప్పీళ్లు సమర్పిస్తే వారిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి" అని కోరారు.ఈ అంశంపై ఎన్నికల సంఘం కూడా స్పందించింది."ఫామ్ 7 దరఖాస్తుల విషయంలో అనర్హమైనవి సమర్పిస్తే తగిన చర్యలు తీసుకోవాలి" అని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి జిల్లాల కలెక్టర్లకు సూచించారు.మరోవైపు, 'సర్' ప్రక్రియలో భాగంగా కర్ణాటకలో ఫామ్ 7 కింద దాదాపు నాలుగువేలకు పైగా ఓటర్ల పేర్లు తొలగించారని,వారిలో ఎక్కువ మంది ముస్లిం ఓటర్లు ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. .మొత్తం మీద జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల వ్యవస్థను గబ్బు పట్టించారన్న ఆరోపణలయితే దేశ వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో విపక్షాలు సక్సెస్ అయ్యాయి. జ్ఞానేశ్ కుమార్ మీ తాత, అమ్మమ్మల ఓటర్ల కార్డు ఐడీ నెంబరు చెబుతావా? అంటూ నెట్టింట కామెంట్స్ కూడా పెడుతున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం.. ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

**లోక్‌భవన్ ముట్టడి--నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



హైదరాబాద్: దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి చేపడుతున్న పోరాటానికి ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఒక దేశ పౌరులు గా తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.

ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నెలకొంటున్న అనుమానాలకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పిలుపు మేరకు గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన లోక్‌భవన్ ముట్టడి--నిరసన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు, కార్యకర్తలతో కలిసి లోక్‌భవన్ వైపు నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలిపారు.

ఎన్నికల వ్యవస్థపై అనుమానాలకు సమాధానం చెప్పాలి

ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది వంటివని మంత్రి అడ్లూరి అభివర్ణించారు.. ప్రజల ఓటు హక్కుకు సంబంధించిన అంశాల్లో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత కీలకమని చెప్పారు. ఓటర్ల జాబితాల సవరణ, ఓట్ల తొలగింపు వంటి అంశాలపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై ఉందన్నారు.

ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు నమ్మకం ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యవసరమని, ఆ నమ్మకానికి ఎలాంటి విఘాతం కలగకుండా వ్యవహరించాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలపై ఉందని తెలిపారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న ప్రతిపక్ష నాయకులపై కఠిన చర్యలకు దిగడం సరికాదని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజల తరఫున ప్రశ్నలు లేవనెత్తుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితర నాయకులపై పోలీసులు , కేంద్ర ప్రభుత్వ తీరు పట్ల ఆయన మండిపడ్డారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై వివరణ కోరడం ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు ఉన్న హక్కు అని అన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం ద్వారా ప్రజల్లో ఉన్న అనుమానాలను మరింత పెంచినట్లవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఓటు హక్కుపై రాజీ లేదు

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు తమ ఓటుతో ప్రభుత్వాలను ఎన్నుకునే హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపరచకూడదన్నారు.

ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని, ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య సంస్థలు స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తున్నాయనే విశ్వాసం ప్రజల్లో మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇది కేవలం రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశం కాదని, దేశంలోని ప్రతి పౌరుడి హక్కులకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇండియా కూటమి పార్టీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.

ప్రజల ఓటు విలువను కాపాడే విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు అవసరమైన ప్రతి ప్రజాస్వామ్య మార్గంలో పోరాటాన్ని కొనసాగిస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.

# ప్రధాని నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

**గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై కీలక ప్రతిపాదన**

**2027 గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి**

**రాష్ట్రంలో వర్షాభావం, వ్యవసాయ సంక్షోభంపై ప్రధానికి వివరణ**

**విశాఖ మెట్రో, అమరావతి ఓఆర్‌ఆర్‌కు సహకారం కోరిన సీఎం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలపై ప్రధానితో చర్చించారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి కష్టాలు తీరతాయని, ఈ బృహత్తర ప్రాజెక్టుపై కేంద్రం దృష్టి సారించాలని చంద్రబాబు కీలక ప్రతిపాదన చేశారు.

ప్రధానితో జరిగిన చర్చల్లో భాగంగా, గోదావరి-కావేరి నదుల అనుసంధానం పూర్తయితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు సస్యశ్యామలమవుతాయని సీఎం వివరించారు. గతంలో ఎన్డీఏ హయాంలోనే రహదారుల నెట్వర్క్, పవర్ గ్రిడ్ వంటివి సాధ్యమయ్యాయని, అదే స్ఫూర్తితో నదుల అనుసంధానం ద్వారా దేశంలో "వాటర్ గ్రిడ్" ఏర్పాటు చేయాలని సూచించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని, ఈ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించాలని ప్రధానిని కోరారు.

రాష్ట్రంలో నెలకొన్న వ్యవసాయ, ఆర్థిక పరిస్థితులను కూడా చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని, ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు. కరవు నష్టాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అలాగే, మదనపల్లెలో ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు వంటి కార్యక్రమాల గురించి తెలిపారు.



రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర సహకారం అందించాలని సీఎం కోరారు. ముఖ్యంగా, రాజధాని అమరావతిలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2047 నాటికి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టే "స్వర్ణాంధ్ర - 2047" విజన్ గురించి కూడా ప్రధానికి వివరించారు.

అంతకుముందు, ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నందుకు మోదీకి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధత, దూరదృష్టితో దేశాన్ని ప్రపంచ శక్తిగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు.

# ఎర్రవల్లిలో 45 ఎకరాల మిస్సింగ్

హైదరాబాద్, అక్టోబరు 8, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో ఉన్న భూమి రికార్డులను సమర్పించాలని కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. 22 ఏపై శాసనసభలో గత నెల 16వ తేదీన నిర్వహించిన చర్చలో ఆ భూములపై విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ విచారణ పురోగతిపై మంగళవారం రాత్రి ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, భూ అక్రమాలపై విచారణకు వేసిన కమిటీ, ధరణి అక్రమాలపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచారణ పురోగతిపై సీఎం కమిటీ సభ్యులను ప్రశ్నించారు. ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదై ఉందని, కానీ తాజా సర్వేలో 343 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు గుర్తించామని సీఎంకు అధికారులు వివరించారు. రికార్డులో ఉన్న భూమికి, వాస్తవంగా ఉన్న భూమికి మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉందని అధికారులు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆ 45 ఎకరాల భూమిని తేల్చేందుకు ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వేకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సర్వే నెంబర్ 325 సమీపంలోనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆయన కుటుంబ సభ్యులకు భూములు ఉన్నందున, వారి భూముల రికార్డులను సమర్పించాలని నోటీసులు జారీ చేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. సర్వే నంబర్ 325లో గుర్తించే భూమిని స్థానికంగా అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే, తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం 'తెలంగాణ అమరవీరుల కాలనీ'ని నిర్మించాలని సీఎం ఆదేశించారు.అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో కాలనీని అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించాలని, వచ్చే జూన్ 2లోగా తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోవైపు కొండపాక మండలం వెలికట్ట గ్రామ పరిధిలో అసైన్డ్ భూములు, మిషన్ భగీరథ భూములు మినహా మిగిలిన భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ స్కూల్ తోపాటు ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల నీటిని జాగ్రత్తగా వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు

## ప్రభుత్వ చర్యపై తీవ్రంగా మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్ రావు



పంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' ఖాతా వేదికగా స్పందించారు.

"కళ్ల ముందే ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది" అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు.

"ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?" అని హరీశ్ రావు నిలదీశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# నాపై పోటీ చేసి గెలువు: కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్

**ఖైరతాబాద్ బరిలో దిగాలని కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్**

**ఉప ఎన్నిక తమ ప్రభుత్వ పాలనకు రెఫరెండం అని వ్యాఖ్య**

**ఇండియా కూటమి 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో కీలక వ్యాఖ్యలు**



ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ బహిరంగ సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో తనపై పోటీ చేసి గెలవాలని, ఈ పోరులో తాడోపేడో తేల్చుకుందామని ఆయన వ్యాఖ్యానించారు.

హైదరాబాద్‌లో ఇండియా కూటమి చేపట్టిన 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉప ఎన్నికకు తాను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. 'దానం నాగేందర్ అంటేనే ఒక బ్రాండ్' అని ధీమా వ్యక్తం చేసిన ఆయన, ఈ ఉప ఎన్నిక తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఒక రెఫరెండంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపైనా దానం స్పందించారు. ప్రజల ఓటు హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని, ఆ అధికారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈ నిరసనలకు రాహుల్ గాంధీతో పాటు ఇండీ కూటమి నేతలు, యువత మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు.

2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడటంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలోనే జరగనున్న ఉప ఎన్నికలో విజయం సాధించి తీరుతామని దానం ధీమా వ్యక్తం చేశారు.

# సీతారామ జలాలు విడుదల చేసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి

## రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది.



**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 8:** తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా విడుదలైన సాగర్ జలాలను అన్నారుగూడెం వద్ద ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఊకదంపుడు ప్రసంగాలు చేసి ఒక్క ఎకరంకు కూడా సాగునీరు ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందలాది క్యూసెక్కుల నీటిని తీసుకొచ్చి రైతన్నలకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు సాగర్ కాలువ మరమ్మత్తుల కారణంగా కొంత ఆలస్యమైనదని, ఇకనుంచి దండిగా సాగర్ జలాలు వస్తాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అన్నారుగూడెం గ్రామ అభివృద్ధికి ఇప్పటికే కోట్లాది రూపాలు నిధులు వెచ్చించామని, రానున్న రోజుల్లో సైడ్ డ్రైనేజీలు, స్మశాన వాటిక తదితర అభివృద్ధి పనులకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేష్, గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మల్లికార్జున్ రావు దంపతులు, జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు కోసూరి వెంకటేశ్వరరావు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి ఎన్ ఎస్ పి అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు రైతులు, అంగన్వాడి సిబ్బంది పంచాయతీ సిబ్బంది, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**తల్లాడలో స్మార్ట్ కార్డులు పంపిణీ..**

తల్లాడ పట్టణంలో నూతన స్మార్ట్ కార్డులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తూ పేద వర్గాలకు అండగా ఉంటున్నామని తెలిపారు. ప్రజలు మరోసారి ఆదరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, తహసిల్దార్ కరుణాకర్ రెడ్డి, నాయకులు మోకర ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నిర్మూలనలో యువత భాగస్వామ్యం కీలకం

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 'జోష్' టీమ్ ప్రారంభం**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డి ఎం ఎచ్ ఓ. డా. ఆనంద్**

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబర్ 8:** క్షయ రహిత భారతదేశం లక్ష్య సాధనలో యువత చురుకైన భాగస్వామ్యం ఎంతో కీలకమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ అన్నారు. 'టిబి ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం 'జోష్' (జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్) టీమ్‌ను ప్రారంభించారు.



ఈ సందర్భంగా డా. ఆనంద్ మాట్లాడుతూ టిబి నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యంతో పాటు యువత సహకారం అవసరమన్నారు. టిబి బాధితులకు పోషకాహారం, వైద్య సహాయం, మానసిక ధైర్యం అందించేందుకు ప్రతి ఒక్కరూ 'నిక్షయ్ మిత్ర'గా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఎన్‌సీసీ క్యాడెట్లు, 'మై భారత్' వాలంటీర్లు టిబి లక్షణాలు, ముందస్తు గుర్తింపు, స్క్రీనింగ్, చికిత్స, పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. టిబి నిర్ధారణ అయిన వారు వైద్యుల సూచన మేరకు చికిత్సను పూర్తిగా కొనసాగించేలా ప్రోత్సహించాలన్నారు.

ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. శ్రీదేవి క్యాడెట్లు, వాలంటీర్లకు టిబి వ్యాప్తి, నివారణ, చికిత్స తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు, టిబి విభాగం సిబ్బంది టిబి ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేశారు.

కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, 2వ, 4వ బెటాలియన్ క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు, టిబి విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్కసారి ఆలోచిస్తే.. సైబర్ మోసాలకు చెక్

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 8:** "ఒక్కసారి ఆలోచిస్తే.. సైబర్ నేరాలకు చెక్ పెట్టవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమాలలో భాగంగా భారత ప్రభుత్వం, కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ మాసంలో నిర్వహిస్తున్న "పాజ్ ఫర్ సేఫ్టీ -- థింక్ - వెరిఫై..." అనే నినాదంతో రూపొందించిన పోస్టర్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారభించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడం ద్వారా అనేక మోసాలను ముందుగానే నివారించవచ్చని తెలిపారు.

తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్, సోషల్ మీడియా లింక్‌లను తొందరపడి నమ్మవద్దని సూచించారు. ఓటిపి, పిన్ నెంబర్, సివివి పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు.

ఏదైనా అనుమానాస్పద లింక్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా "ఆగండి..ఆలోచించండి.. ధృవీకరించండి... సైబర్ మోసాలకు చెక్ పెట్టండి)సూత్రాన్ని పాటించాలని సూచించారు. పెట్టుబడులు, ఉద్యోగాలు, రుణాలు, బహుమతులు, డిజిటల్ అరెస్టులు, కేవైసీ అప్‌డేట్ తదితర పేర్లతో జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

సైబర్ మోసానికి గుర్వైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

"తొందరపాటు నిర్ణయం సైబర్ మోసానికి దారితీయవచ్చు.. ఒక్కసారి ఆగి ఆలోచించి, ధృవీకరించిన తర్వాతే స్పందించండి" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అక్టోబర్ నెలంతా పాఠశాలలు, కళాశాలలు,మార్కెట్లు,అపార్ట్‌మెంట్,సంఘాలు, రవాణా కేంద్రాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నారు.

కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ ఫణిందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇద్దరు టీడీపీ ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్

విజయవాడ, అక్టోబరు 8, టీడీపీ అధిష్టానం ఇద్దరు ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరువూరులో టీడీపీ నేతల మధ్య వివాదం, దెందులూరులో టోల్ ప్లాజా ఘటనలపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆరా తీశారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాలకోటయ్య మధ్య వివాదంపై చర్చించారు. కొలికపూడి బాలకోటయ్య నుంచి వివరాలు, వివరణ కోరారు. ఇటు చింతమనేని నుంచి టోల్‌ప్లాజా ఘటనపై వివరణ తీసుకున్నారు.ఏపీలో టీడీపీ నేతల వరుస వివాదాలపై అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది.. ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటుగా మరో నేతను పిలిచి వివరణ తీసుకుంది. మరోసారి ఇలాంటివి జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించింది. కొద్దిరోజులుగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు , ఏపీ సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్యల మధ్య వివాదం రేగింది. కొలికపూడి శ్రీనివాసరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై దాడి చేశారని.. ఆయనపై చర్యలు తీసుకోవాలని బాలకోటయ్య అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దమ్ముంటే తాను టీచర్‌పై దాడి చేశానని నిరూపించాలని.. లేకపోతే బాలకోటయ్య కార్యాలయం వద్ద ఆందోళన చేస్తానని కొలికపూడి కౌంటర్ ఇచ్చారు. కొద్దిరోజులుగా ఇద్దరు నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు.ఇద్దరు నేతలపై టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం చేసేలా వ్యవహరిస్తు?న్నారని.. ఇద్దరిని పిలిచి మాట్లాడాలని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించింది. ఆయన బాలకోటయ్యను, కొలికపూడి శ్రీనివాసరావును పిలిచి మాట్లాడారు. ఇటీవల జరిగిన పరిణామాలపై ఇద్దరు నేతల నుంచి విడివిడిగా వివరణ తీసుకున్నారు. ఇద్దరి కారణంగా కొత్త తలనొప్పులు వస్తున్నాయని.. ఇలాంటి వ్యవహారశైలం మంచిది కాదని పల్లా హెచ్చరించారు. ఇలాంటి వాటిని పార్టీ సహించదని తేల్చి చెప్పారు.. పార్టీకి నష్టం చేసేలా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. ఒకవేళ నేతల మధ్య ఏవైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అవన్నీ మానేసి ఇలా పదే, పదే రచ్చకెక్కడం సరికాదన్నారు.కొలికపూడి, బాలకోటయ్య వివాదంతో పాటుగా మూడు రోజుల క్రితం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పైనా కొన్ని ఆరోపణలు వచ్చాయి. వెదురుపావులైరు టోల్‌ప్లాజా దగ్గర టిప్పర్ల డ్రైవర్లు టోల్ ఛార్జీలు చెల్లించకుండా కొద్దిసేపు హంగామా చేశారు. ఈ టిప్పర్లు చింతమనేని ప్రభాకర్‌వి అంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ అంశం వివాదం కావడంతో అధిష్టానం ఆరా తీసింది. వివరణ ఇవ్వాలంటూ చింతమనేనిని ఆదేశించగా.. ఆయన పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి వివరణ ఇచ్చారు. టోల్‌ప్లాజా దగ్గర టిప్పర్లకు తనకు సంబంధం లేదని.. అవి తనవి కాదని, డ్రైవర్లతో కూడా సంబంధం లేదని చింతమనేని వివరణ ఇచ్చారు. తనకు సంబంధం లేని వివాదంలోకి లాగుతున్నారని పల్లాతో చెప్పారు. వ్య క్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలకు దూరంగా ఉంటూ పార్టీ క్రమశిక్షణ, ఐక్యతను కాపాడాలని నేతలకు పల్లా సూచించారు. టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు వివాదాలకు దూరంగా ఉండాలని పదే, పదే హెచ్చరిస్తోంది.. అయినా సరే నేతలు ఇటీవల కాలంలో వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు.

# ‘మీ ప్రమాణం’ యాప్ ద్వారా ఉద్యోగుల హాజరు నమోదు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 08 జిల్లా కార్యాలయం**గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ‘మీ ప్రమాణం’ యాప్ వినియోగంపై వివిధ శాఖల నోడల్ అధికారులు, ఉద్యోగులకు జిల్లా అదనపు కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాప్‌లో నమోదు, వినియోగించే విధానం, ముఖగుర్తింపు ద్వారా





హాజరు నమోదు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా ప్రజలకు అందించేందుకు ఉద్యోగుల సమయపాలన కీలకమని తెలిపారు. జిల్లా స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రెగ్యులర్, కాంట్రాక్టు, పొరుగు సేవల ఉద్యోగుల వివరాల నమోదును సంబంధిత శాఖల నోడల్ అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఉద్యోగులు తమ చరవాణిలోని ‘మీ ప్రమాణం’ యాప్ ద్వారా ముఖగుర్తింపుతో హాజరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఉద్యోగి గుర్తింపుతో పాటు హాజరు నమోదు చేసే ప్రదేశాన్ని ధ్రువీకరించే సదుపాయం ఈ యాప్‌లో ఉందని వివరించారు. కార్యాలయానికి వచ్చినప్పుడు, విధులు ముగించుకుని వెళ్లేటప్పుడు నిర్దేశిత విధానం ప్రకారం హాజరు నమోదు చేయాలని సూచించారు.

ముఖగుర్తింపు, కార్యాలయ స్థాన నిర్ధారణ ద్వారా ఇతరుల తరపున హాజరు నమోదు చేయడాన్ని నివారించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. శాఖాధిపతులు తమ పరిధిలోని ఉద్యోగుల హాజరు వివరాలను పర్యవేక్షించేందుకు, హాజరు నివేదికలను పరిశీలించేందుకు యాప్‌లో సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగులు కార్యాలయ వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను సకాలంలో అందించాలని సూచించారు.

యాప్‌లో ఉద్యోగుల పేర్లు, ఉద్యోగ గుర్తింపు సంఖ్యలు, శాఖ, హోదా, చరవాణి సంఖ్య తదితర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని తెలిపారు. నమోదు, ముఖగుర్తింపు, హాజరు నమోదులో సాంకేతిక సమస్యలు తలెత్తితే సంబంధిత నోడల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సందేహాల నివృత్తి కోసం ‘మీ ప్రమాణం’ యాప్ జిల్లా నోడల్ అధికారి, ఈడీఎం దేవేందర్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన సాంకేతిక బృందం ప్రతినిధులు యాప్‌లో నమోదు చేసుకునే విధానం, ముఖగుర్తింపు ద్వారా హాజరు నమోదు, కార్యాలయ స్థాన నిర్ధారణ తదితర అంశాలను వివరించి ఉద్యోగుల సందేహాలను నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఐటీడీఏ ఎస్‌డీసీ ప్రతాప్, ‘మీ ప్రమాణం’ యాప్ నోడల్ అధికారి ఈడీఎం దేవేందర్, హైదరాబాద్ సాంకేతిక బృందం ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పనపల్లి సహాయ నిధి గ్రూప్ నుంచి మెగా రక్తదాన శిబిరం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 08** ముప్పనపల్లి కన్నాయిగూడెం మండల కేంద్రంలోని ముప్పనపల్లి గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి స్వచ్ఛందంగా చాలామంది యువకులు ముందుకు వచ్చి రక్తాన్ని ఇచ్చి వారి యొక్క గొప్పతనాన్ని చాటుకున్నారు ములుగు జిల్లాలో ప్రతిరోజు ఆసుపత్రులలో రక్తం లేని పేషెంట్ల కోసం ఆ రక్తం కోసం ఎంతో బాధ అనుభవిస్తున్న ప్రతి ఒక్కరి కోసం ప్రతి ఒక్కరు ముందడుగు వేసి రక్తాన్ని ఇచ్చి ప్రాణదాతలు కావాలనే దృఢ సంకల్పంతో

ముప్పనపల్లి సహాయ నిధి కమిటీ అధ్యక్షుడు అబ్బు సతీష్ వారి టీం తరపునుంచి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు దీనికి ఈరోజు 54 మంది రక్తదాతలు ముందుకు వచ్చి రక్తాన్ని ఇచ్చి మరో కొంతమందికి జీవం పోశారు ముఖ్యంగా డయాలసిస్ ప్రెగ్నెన్సీ గర్భిణులకు రక్తం అందగా చానా రకాల అనారోగ్యాలు గురికావాల్సిన పరిస్థితి కనబడుతుంది అందుచేత ములుగు జిల్లా వాసులు ఆరోగ్యంగా ఉండాలని ఆలోచనతో రక్తదాన శిబిరాలు చేసి ఎంతోమందికి ప్రాణాన్ని నిలబట్టే దేవుళ్ళుగా ఉండాలని ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు

ఈ శిబిరానికి రక్తదాతలుగా చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో ముప్పనపెల్లి సహాయనిధి సంఘం సభ్యులు స్థానిక యువత పార్టీలకతీతంగా పార్టీ నాయకులు ముందుండి వారి రక్తాన్ని రక్త గ్రహీతులకు అందజేశారు

# ఆర్టీఐ సమాచారాన్ని సకాలంలో అందించాలి

## ప్రజలకు స్వచ్ఛందంగా సమాచారం అందుబాటులో ఉంచాలి: అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం అక్టోబర్ 8:**సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు

గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరైనారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి ఆర్టిఐ వారోత్సవాలు 2026 అవగాహన సదస్సులో భాగంగా సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించాలని స్వచ్ఛందంగా సమాచారాన్ని పౌరులకు





అందుబాటులో ఉంచాలని పనితీరులో పారదర్శకత జవాబుదారీతనాన్ని పాటించాలని జిల్లా అధికారులకు సూచించారు.

అనంతరం జిల్లా అధికారులు సిబ్బందితో సమాచార హక్కు చట్టం 2025 పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో మాలతి వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఛలో లోక్ భవన్ -- అఖిలపక్ష ర్యాలీ

## ప్రొ. కోదండరాం సహా టి.జే.ఎస్ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని, SIR ప్రక్రియను నిలిపివేయాలని, SIR, Form-6 మార్పులను వ్యతిరేకిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ





ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో నిర్వహించిన అఖిలపక్ష ర్యాలీలో లోక్ భవన్ సమీపంలో ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం గారిని, టి.జే.ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని బెగంబజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# అడపా అనిల్ ఆధ్వర్యంలో భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు..




**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 8:**కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు, తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. గురువారం అన్నారుగూడెం గ్రామంలో సిరిపురం మేజర్ కు సంబంధించిన సాగర్ జలాలను ప్రారంభించేందుకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆయన ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు, రైతులు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వారందరూ ఎమ్మెల్యేలతో కలిసి ప్రత్యేకంగా మాట్లాడారు. తమ గ్రామాల పరిధిలో సాగర్ జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# టిబి(క్షయ) వ్యాధి లేని గ్రామంగా కొడవటిమెట్ట

## అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్




**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 8:**ఖమ్మం మండల పరిధిలోని కొడవటిమెట్ట గ్రామం టీబి వ్యాధి లేని గ్రామమంగా ఎంపికైంది.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబి ముక్త భారత్ అభియాన్ లో భాగంగా గురువారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు వైద్య అధికారులు చేతుల మీదుగా కొడవటిమెట్ట గ్రామ సర్పంచ్ మోదుగు తిరుమలరావు ప్రశంసా పత్రం అందుకున్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూగ్రామంలో టిబి వ్యాధి నివారణకు పాలకవర్గం, ఆశ వర్కర్, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది చేసిన కృషికి ఈ అవార్డు లభించింది. గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించి ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయటం వల్ల ఈ విజయం సాధ్యమైంది.

ఈ సందర్భంగా మన గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా గ్రామాన్ని ఆరోగ్యంవంతమైన గ్రామంగా ఉంచుతామని తెలియజేశారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిపై లాఠీచార్జ్‌ను ఖండించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 8:**ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్వహించిన నిరసనలో ఎంపీ పాల్గొని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి జంతర్‌మంతర్ వైపు వెళ్తున్న సమయంలో పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో రఘురాం రెడ్డి గాయపడినట్లు మంత్రి పేర్కొన్నారు.

ప్రజా ప్రతినిధిపై ఈ విధంగా లాఠీచార్జ్ చేయడం బాధాకరమన్నారు. ఓటు హక్కు అంశంపై ప్రతిపక్షాలు చేపట్టిన పోరును అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఈమేరకు గురువారం ఓ ప్రకటన లో పేర్కొన్నారు.

# జాతీయ వన్యప్రాణి వారోత్సవాల చివర రోజు భాగంగా ర్యాలీ కార్యక్రమం

**వేటగాళ్ల నుంచి వన్యప్రాణి రక్షకులుగా మారుస్తున్న అడవి శాఖ అధికారులు**

**వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం**

**వన్యప్రాణుల వేటకు పాల్పడితే కఠిన చర్యలు**

**వైల్డ్ లైఫ్ అధికారి ఎఫ్ ఆర్ ఓ రహమాన్**







**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్, 08. ఏటూరు నాగారం** టవీ, వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు చురుకైన భాగస్వామ్యం కావాలని అటవీశాఖ అధికారులు పిలుపునిచ్చారు.

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

ములుగు జిల్లా విస్తారమైన అటవీ ప్రాంతానికి ప్రసిద్ధి చెందిందని, జిల్లాలో సుమారు 87 శాతం మేర అటవీ ప్రాంతం ఉన్న నేపథ్యంలో ములుగును అడవుల జిల్లాగా పిలవడం సముచితమని అధికారులు తెలిపారు. అడవుల కారణంగానే ఈ ప్రాంతంలో ప్రకృతి సమతుల్యత, వర్షపాతం, సహజ సౌందర్యం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

అటవీ సంపద, సహజవనరులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిన ప్రాంతంగా ఏటూరునాగారం ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. గిరిజన కుంభమేళా, లిపర్యాటక ప్రాంతాలు, వన్యప్రాణుల అభయారణ్యాలు, సహజ సౌందర్యం కారణంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారని పేర్కొన్నారు.

అటవీ పోడు భూమిపై చర్యలులి

గత కొంతకాలంగా అటవీ ప్రాంతాల్లో జరిగిన ఆక్రమణలను గుర్తించి అటవీశాఖ చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. సుమారు 20,050 హెక్టార్ల మేర నష్టపోయిన అటవీ భూములను తిరిగి అటవీశాఖ ఆధీనంలోకి తీసుకునే చర్యలు చేపట్టినట్లు వివరించారు.

అటవీ భూముల సంరక్షణలో భాగంగా కందకాలు తవ్వడం, రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని, రానున్న కాలంలో సుమారు 650 హెక్టార్లలో అటవీకరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అడవులు క్రమంగా వెనక్కి వెళ్లకుండా వాటి విస్తీర్ణాన్ని పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

వన్యప్రాణాలను వేటాడే వారి నుంచి రక్షకులుగా మార్పు

వన్యప్రాణులను వేటాడటం నేరమనే విషయంపై స్థానిక ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వేటకు ఉపయోగించే పరికరాలు, పనిముట్లను స్వాధీనం చేసుకునే చర్యలతో పాటు వేటగాళ్లకు అవగాహన కల్పించి వారిని వన్యప్రాణుల సంరక్షకులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.

గత సంవత్సరంతో పోలిస్తే వేటకు సంబంధించిన పరికరాలు గణనీయంగా తగ్గాయని, దీనికి ప్రజలు, మీడియా అందించిన సహకారం ప్రధాన కారణమని అధికారులు పేర్కొన్నారు. రానున్న వన్యప్రాణుల వారోత్సవాల నాటికి వేటకు సంబంధించిన పరికరాలు పూర్తిగా కనిపించని స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

అభయారణ్యాలు, అటవీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు.

చెరువులు, కుంటలు, వాగులు, వంకల్లో వన్యప్రాణులకు అవసరమైన నీటి వనరుల సంరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అడవుల్లో ఆహారం, నీరు, సహజ వాతావరణం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

వన్యప్రాణుల రక్షణకు రహదారులపై ప్రత్యేక చర్యలు

వన్యప్రాణులు రహదారులు దాటే ప్రాంతాల్లో వాహన ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. వాహనదారులకు ముందుగానే వన్యప్రాణుల సంచారం గురించి తెలిసేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కమలాపురం రోడ్డు నుంచి పెద్ద వెంకటాపూర్ వరకు, అలాగే ఏటూరునాగారం అభయారణ్య పరిధిలో వన్యప్రాణుల సంరక్షణకు అవసరమైన చర్యలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

వన్యప్రాణులపై అవగాహన అవసరం

అడవుల్లో అనేక రకాల వన్యప్రాణులు, పక్షులు, అరుదైన జీవజాతులు ఉన్నాయని అధికారులు తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం, ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పక్షులు, వన్యప్రాణులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు పక్షులు, వన్యప్రాణులు, ఔషధ మొక్కలు, సహజ వనరులను సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజలు, మీడియాకు కృతజ్ఞతలు

అటవీ సంరక్షణ కార్యక్రమాలకు స్థానిక ప్రజలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అందిస్తున్న సహకారం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. అటవీశాఖ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

అడవులు, వన్యప్రాణుల సంరక్షణ ఒక్క అటవీశాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు--అధికారులు--మీడియా--ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసినప్పుడే అటవీ సంపదను భవిష్యత్ తరాలకు అందించగలమని అధికారులు స్పష్టం చేశారూ.

సమాజం రెడీగా ఉంటే చెప్పండి మేము ముందుంటా వాళ్ళు విసిరి బాణానికి మేము ముందు ఉంటాం. మా దేహం మొక్కలైనా పర్వాలేదు అడవి ని ముక్కలు కాకుండా ప్రజల సహకారం కావాలి.పూర్తి గా అడవి కాపాడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమం లో అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందించాలి

## ఆహార భద్రత పథకాల అమలులో పారదర్శకత పాటించాలి: అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబర్ 8:**జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమలులో భాగంగా జిల్లాలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డులు, యూనిట్ల నమోదు, నిత్యావసర సరుకుల కేటాయింపు, పంపిణీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.




జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని 633 చౌకధరల దుకాణాల ద్వారా 6,56,784 ఆహార భద్రత కార్డుల పరిధిలోని 22,62,797 మంది లబ్ధిదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2025 నుంచి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెలా 13,905.216 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయిస్తున్నట్లు వివరించారు.

సమావేశానికి మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరై వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలని, గోధుమలు కూడా పంపిణీ చేయాలని సూచించారు. నిర్ణీత సమయంలో రేషన్ బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం రేషన్ బియ్యం రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, బీసీ, ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో వసతులపై ఎమ్మెల్యే సమీక్షించారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని, భోజన మెనూ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు.

సమావేశంలో వివిధ శాఖల అధికారులు, విజిలెన్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ రీసర్వే పనుల పరిశీలనభూ రీసర్వే పనుల పరిశీలన

## మాదారం, నర్సంపల్లిలో క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, అక్టోబర్ 8:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఘట్‌కేసర్ మండలం మాదారం, కీసర మండలం నర్సంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయా మండలాల తహసీల్దార్లు భూ రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్‌కు వివరించారు. పట్టాదారు పాస్‌బుక్‌లోని భూ ఆధార్ నంబర్ ఆధారంగా ఆన్‌లైన్‌లో భూమి లొకేషన్‌ను గుర్తిస్తున్నట్లు తెలిపారు. రీసర్వే జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.



అనంతరం భూ సర్వే జరుగుతున్న రైతులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివరాలను పక్కాగా నమోదు చేయాలని సర్వేయర్లకు సూచించారు. భూ రీసర్వేను నిర్ణీత విధానంలో, పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ఘట్‌కేసర్ తహసీల్దార్ చంద్రశేఖర్, కీసర తహసీల్దార్ యాదగిరిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ -జోగిపేటకు విద్యావరం



**అంజోలు నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** జోగిపేటలోని నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి, మరో కీలక ముందడుగు పడింది, కళాశాల నిర్మాణ పునరుద్ధరణ పనుల కోసం రూ 22.88. కోట్ల నిధులు మంజూరయ్యాయి, తెలంగాణ ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 173, కోట్ల నిధులుమంజూరయ్యాయి తేదీ 08-10-2026, ద్వారా పరిపాలన అనుమతులు జారీ చేసింది, ఈ నిధులతో కళాశాలలో ఆధునిక మౌలిక వసతులు, అభివృద్ధి చేసి విద్యార్థులకు, మెరుగైన విద్యావాతవరణం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాం, అందోల్ నియోజకవర్గం లో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడం, నా ప్రధాన ప్రాధాన్యతలో ఒకటి, మన జోగిపేట విద్యార్థులకు మెరుగైన అవకాశాలు, నాణ్యమైన విద్యా వసతులు, అందించేందుకు నిరంతరం కృషి చేస్తాను, శ్రీ దామోదర్ రాజనర్సింహా, వైద్య ఆరోగ్య ఢ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తెలియజేశారు...

# షాద్ నగర్ పరిగి రోడ్డు పై ఆందోళకు దిగిన సైడుపల్లి రావులపల్లి గ్రామ రైతులు

**భూముల రిజిస్ట్రేషన్లపై రెండు గ్రామాల రైతుల ఆందోళన**

**గ్రామం మొత్తం భూములు**

**నిషేధిత జాభిత నుండి తీయాలని డిమాండ్**

వికారాబాద్ పరిగి మండలం సైద్‌పల్లి గ్రామ రైతులు షాద్‌నగర్?పరిగి ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. గ్రామంలోని పలు సర్వే నంబర్లకు సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్లు జరగకుండా రెవెన్యూ అధికారులు హోల్డ్‌లో పెట్టారని పలువురు గ్రామ రైతులు ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం తమ భూములను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, అయితే ప్రాజెక్టుకు భూములు ఇచ్చే విషయంలో అభ్యంతరం లేదని తెలిపారు. కానీ మిగిలిన భూములను అవసరాల మేరకు విక్రయించుకోవడానికి కూడా రిజిస్ట్రేషన్లు జరగకుండా హోల్డ్‌లో పెట్టడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.తమ పిల్లల వివాహాలు, ఇతర అత్యవసర అవసరాల కోసం భూములను విక్రయించాల్సి వచ్చినా రిజిస్ట్రేషన్లు జరగకుండా, స్లాట్ బుక్ కాకుండా అధికారులు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. స్లాట్ బుక్ అయిన తర్వాత కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఆటంకాలు కల్పించడం సరికాదని వారు పేర్కొన్నారు.గ్రామసభ నిర్వహించకుండా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూములను తీసుకునే ప్రయత్నం జరుగుతోందని రైతులు ఆరోపించారు. ఇప్పటివరకు గ్రామంలో ఎలాంటి గ్రామసభ నిర్వహించలేదని, భూసేకరణకు సంబంధించి తమకు ఎలాంటి నోటీసులు కూడా ఇవ్వలేదని తెలిపారు.లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం గ్రామ రైతులందరి అంగీకారంతో భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అయితే మిగిలిన భూముల రిజిస్ట్రేషన్లపై విధించిన ఆంక్షలను తొలగించాలని రైతులు డిమాండ్ చేశారు. రోడ్డెక్కి నిరసన చేస్తున్న రైతులను సముదాయించి నిలిచిపోయిన ట్రాఫిక్ ని క్లియర్ చేసి పంపించారు.

# సీతారామ జలాలు విడుదల చేసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి

## రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది.

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 8:**తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా విడుదలైన సాగర్ జలాలను అన్నారుగూడెం వద్ద ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే






మాట్లాడుతూ గత ప్రభుత్వం కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఊకదంపుడు ప్రసంగాలు చేసి ఒక్క ఎకరంకు కూడా సాగునీరు ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందలాది క్యూసెక్కుల నీటిని తీసుకొచ్చి రైతన్నలకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు సాగర్ కాలువ మరమ్మత్తుల కారణంగా కొంత ఆలస్యమైనదని, ఇకనుంచి దండిగా సాగర్ జలాలు వస్తాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అన్నారుగూడెం గ్రామ అభివృద్ధికి ఇప్పటికే కోట్లాది రూపాలు నిధులు వెచ్చించామని, రానున్న రోజుల్లో సైడ్ డ్రైనేజీలు, స్మశాన వాటిక తదితర అభివృద్ధి పనులకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేష్, గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మల్లికార్జున్ రావు దంపతులు, జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు కోసూరి వెంకటేశ్వరరావు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి ఎన్ ఎస్ పి అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు రైతులు, అంగన్వాడి సిబ్బంది పంచాయతీ సిబ్బంది, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లాడలో స్మార్ట్ కార్డులు పంపిణీ..

తల్లాడ పట్టణంలో నూతన స్మార్ట్ కార్డులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తూ పేద వర్గాలకు అండగా ఉంటున్నామని తెలిపారు. ప్రజలు మరోసారి ఆదరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, తహసిల్దార్ కరుణాకర్ రెడ్డి, నాయకులు మోకర ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మొక్కజొన్న సాగుపై అవగాహన సదస్సు

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 8:**వైరా మండలం సోమవరం తాటిపుడి గ్రామాలలో విత్తన మొక్కజొన్న (ఆడ, మగా సాగ చేసే రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజులఖాన్ మాట్లాడుతు యాసంగి విత్తన మొక్క జొన్న సాగా చేసే రైతులు ముందుగానే కంపెనీ ఆర్గనైజర్ల నుండి అగ్రిమెంట్ అనేది తప్పనిసరిగా తీసుకోవాలి అని సూచించారు. పంట వేసిన తరువాత నష్టం వస్తే అగ్రిమెంట్ అనేది రైతుకు భరోసాగా ఉంటుంది. ఎటువంటి ఆధారం






లేకుండా పంట సాగ చేసి రైతులు ఇబ్బంది పడతారని తెలిపారు. రైతులు అందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిష్టి చేయించుకోవాలి అని తెలియ జేసారు. ఈ కార్మ క్రమంలో సోమవరం కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతు రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించి మొక్కజొన్ని సాన చేయాలి అని తెలిపారు. నీటి వసతిని చూసుకొని సాగు చేయాలని తెలియజేసారు. తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని మాట్లాడుతూ రైతులు యాసంగి మొక్కజొన్ని సాగ చేసే వారు అగ్రిమెంట్ తీసుకొని సాస చేయాలి లేదు అంటే నాటు మొక్కజొన్న వైపు మొగ్గుచూపాలి అని తెలియ జేసారు. నీటి సమపాయం దృష్టిలో పెట్టుకొని పండించాలి అని తెలియజేసారు. ఈ కార్మ్కక్రమంలో ఏఈఓ వెంపటి కీర్తి, కొల్లి హనుమంతురావు, మేడిశెట్టి కాష్, కామసాని రవి, కొల్లి శ్రీనివాసరావు, తాతా రామచందర్ రావు, జవ్వాజి నాగరాజు, జవ్వాజి వెంకటేశ్వరరావు, బండి కోటయ్య, బండి వెంకటేశ్వరరావు, తాతా భాస్కర్ రావు తాటిపుడి ఉపసర్పంచే షేక్. ఇస్మాయిల్ తదితర రైతులు పాల్గొన్నారు.

# బట్లోని బాయ్ కుంటా భూములకు హైడ్రా ఫెన్సింగ్

హయత్ నగర్ పెద్ద అంబర్ పెట్ డివిజన్ పరిధిలో ని కుంట్లూరు బట్లోని బాయ్ కుంటాను ఒక ఎకరా తొమ్మిది గుంటల భూమిని హైడ్రా అధికారులు కాపాడి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. పోలీసులను కుడా భారీగా మోహరించారు.

# పారిశుద్ధ కార్మికుల కాళ్లు కడిగిన బిజెపి నాయకులు.

**పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం**
**సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా**
**పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్**

**భద్రాద్రి జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 8:**సమాజ ఆరోగ్యం, పరిశుభ్రత కోసం ప్రతిరోజూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని బీజేపీ నాయకులు కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల రాజకీయ ప్రస్థానాన్ని పురస్కరించుకుని, ఆయన జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో





భాగంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు.

బీజేపీ 17వ వార్డు కౌన్సిలర్ పమిడి గీతాశ్రీ, బీజేపీ జిల్లా కార్యదర్శి పమిడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండటంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజలు ఉదయం నిద్రలేవకముందే విధుల్లోకి చేరి చెత్తను తొలగిస్తూ, రోడ్లు, కాలనీలు పరిశుభ్రంగా ఉంచేందుకు వారు అందిస్తున్న సేవలు సమాజానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఎండ, వాన, చలి వంటి ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.

అనంతరం పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. స్వీట్లు తినిపించి వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా పారిశుధ్య కార్మికుల పట్ల తమ గౌరవాన్ని చాటుతూ కౌన్సిలర్ పమిడి గీతాశ్రీ, బీజేపీ నాయకుడు పమిడి లక్ష్మీనారాయణ వారి కాళ్లు కడిగి, ఆ నీటిని నెత్తిన జల్లుకుని వినూత్నంగా గౌరవించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు భావోద్వేగానికి గురయ్యారు.

ప్రధాని నరేంద్ర మోదీ సేవా భావాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని వివిధ వర్గాలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని బీజేపీ నాయకులు తెలిపారు. సమాజ నిర్మాణంలో ప్రత్యక్షంగా భాగస్వాములవుతున్న పారిశుధ్య కార్మికులను గౌరవించడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మెట్ట వెంకటేష్, మండల ప్రభారీ ఉడతనేని విశ్వేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి రాయుడు ఆంజనేయులు, మండల కార్యదర్శి మేడవరపు కృష్ణ చైతన్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్వీటీ కొండ, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు తానికొండ రాంబాబు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తంబళ్ల రవి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొట్టిపూళ్ల దుర్గా శ్రీనివాస్, జిల్లా సెల్ కన్వీనర్ సొలస పుష్కర్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు రావిక్రింది కుమార్ రాజా, శీమకుర్తి సుబ్బారావు, సోమిశెట్టి లక్ష్మీ నరసింహారావు, ములగచర్ల సాయి కృష్ణ, పమిడి అప్పారావు, పమిడి సహదేవ్, దమ్మపేట మండల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా భద్రాద్రి జిల్లా కన్వీనర్ నాగుల చందు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గణన చేయకుండా బిజెపి బీసీలను వంచిస్తే ఖబడ్దార్

**కేంద్రం రూపొందించ ప్రశ్నావళిని రద్దుచేసి**
**జనగణను తక్షణమే నిలిపివేయాలి**
**ఢిల్లీలో జరిగిన ఓబీసీ జాతీయ సదస్సులో అఖిలపక్ష నేతలు,**
**బిసి సంఘాల హెచ్చరిక**

న్యూ ఢిల్లి అక్టోబర్ 8:జనగణలో బీసీ కుల గణన చేపడతామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు యూటర్న్ తీసుకోవడం సిగ్గుచేటని, బీసీలను బిజెపి వంచిస్తే మరో స్వాతంత్ర పోరాటం తప్పదని బీసీ సంఘాల నేతలు అఖిలపక్ష పార్టీల నాయకులు నేడు ప్రధాని నరేంద్ర మోడీని తీవ్రంగా హెచ్చరించారు

గురువారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ లో జాతి జనగణనలో ఓబీసీ కాలం చేర్చాలని డిమాండ్ చేస్తూ ఓబీసీ జాతీయ స్థాయి విస్తృత సమావేశాన్ని నిర్వహించారు




ఈ సమావేశంలో డి రాజా, కె రామకృష్ణ, (సిపిఐ) వి హనుమంతరావు (కాంగ్రెస్) ఆర్ పప్పు యాదవ్ ( ఎంపీ బీహార్) రాజేష్ పైనీ (మాజీ ఎంపీ, హర్యానా) యోగేంద్ర యాదవ్ (స్వరాజ్ ఇండియా పార్టీ మరియు రాజకీయ విశ్లేషకులు) అరుణ్ కుమార్ (సిపిఎం) సాహూ ( కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జాతీయ కన్వీనర్) కేశన శంకర్ రావు (ఆంధ్రప్రదేశ్) ఇంద్రజిత్ సింగ్ (మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ మనుమడు) ఇక్బార్ హన్సారి (ఎంఐఎం) తోపాటు 22 రాష్ట్రాల ఓ బి సి ప్రతినిధులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ కులాల లెక్కలు సేకరించకుండా కేంద్రం ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దేశంలోనీ 80 కోట్ల మంది బీసీల జీవితాలతో బిజెపి ప్రభుత్వం ఆటలాడుకుంటుందని, బీసీల ఆత్మగౌరవని దెబ్బతీస్తూ చిన్నచూపు చూస్తున్న బిజెపిని వచ్చే ఎన్నికల్లో గద్దె దించుతామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు బీసీ కాలం చేర్చాలని ప్రధాన డిమాండ్ తో డిసెంబర్ 14 15 తేదీలలో వేలాదిమంది బీసీలతో చలో ఢిల్లీ చేపట్టి పార్లమెంట్ ను ఇబ్బంది ఇస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

**వాయుసేన వీర యోధులకు**
**ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు**

హైదరాబాద్ ఆకాశమే హద్దుగా దేశ రక్షణ కోసం అహర్నిశలు విధులు నిర్వర్తిస్తున్న భారత వాయుసేన వీర యోధులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో అంకితభావంతో వైమానిక దళం ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు ప్రతి పౌరుడినీ గర్వపడేలా చేస్తున్నాయని పేర్కొన్నారు.దేశం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరుల సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. వారి ధైర్యం, దేశభక్తి, త్యాగస్ఫూర్తి మనందరికీ ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని, వారి త్యాగాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.

# నానా పటేకర్ కన్నుమూత



ముంబై, అక్టోబరు 8, (న్యూస్ పల్స్) భారతీయ సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకున్న ప్రముఖ నటుడు, దర్శకుడు నానా పటేకర్ (75) కన్నుమూశారు. గురువారం తెల్లవారుజామున గోవాలోని తన నివాసంలో ఆయనకు తీవ్ర గుండెపోటు రావడంతో అస్వస్థతకు గురయ్యారు. అనంతరం ఆసుపత్రికి తరలించగా.. వైద్యులు సుమారు 45 నిమిషాల పాటు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఉదయం 5:20 గంటలకు ఆయన మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు.నానా పటేకర్ మృతితో బాలీవుడ్‌తో పాటు మరాఠీ చిత్ర పరిశ్రమలోనూ విషాదం నెలకొంది. ఆయన కుమారుడు మల్హార్ పటేకర్ ఆ సమయంలో పుణేలో ఉండగా, తండ్రి మరణవార్త తెలిసిన వెంటనే గోవాకు బయలుదేరినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు త్వరలో మరిన్ని వివరాలను వెల్లడించే అవకాశం ఉంది.

## 'గమన్'తో మొదలైన సినీ ప్రయాణం

1951 జనవరి 1న మహారాష్ట్రలో జన్మించిన నానా పటేకర్ 1978లో వచ్చిన 'గమన్' సినిమాతో సినీ రంగంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత తన విభిన్నమైన నటన, గంభీరమైన డైలాగ్ డెలివరీ, సహజమైన నటనా శైలితో ప్రేక్షకులపై చెరగని ముద్ర వేశారు. సాధారణ హీరో పాత్రలకు భిన్నంగా.. సంక్లిష్టమైన, ప్రతికూలమైన, భావోద్వేగాలతో కూడిన పాత్రలను కూడా అద్భుతంగా పోషించడం ఆయన ప్రత్యేకత.'పరిందా', 'వజూద్', 'యశ్వంత్', 'అబ్ తక్ ఛప్పన్', 'అపహరణ', 'రాజ్‌నీతి', 'టాక్సీ నంబర్ 9211' వంటి సినిమాల్లో ఆయన నటనకు విశేష ప్రశంసలు లభించాయి. 2007లో వచ్చిన 'వెల్‌కమ్' సినిమాలో 'ఉదయ్ శెట్టి' పాత్రలో ఆయన చేసిన కామెడీ నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆ పాత్రను 'వెల్‌కమ్ బ్యాక్'లోనూ కొనసాగించారు.

## అవార్డులతో ప్రత్యేక గుర్తింపు

నానా పటేకర్ తన సినీ ప్రస్థానంలో మూడు జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు. 2016లో మరాఠీ చిత్రం 'నటసమ్రాట్'లో అద్భుతమైన నటనకు ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ నటుడి అవార్డును గెలుచుకున్నారు. భారత ప్రభుత్వం 2013లో ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.నటనతో పాటు నానా పటేకర్ గాయకుడిగానూ తన ప్రతిభను చాటుకున్నారు. 'యశ్వంత్', 'వజూద్', 'ఆంచ్' వంటి చిత్రాల్లో ప్లేబ్యాక్ సింగర్‌గా కూడా పనిచేశారు.

## నాలుగు రోజుల క్రితమే బహిరంగ కార్యక్రమంలో..

నానా పటేకర్ మరణానికి కేవలం నాలుగు రోజుల ముందు గోవాలోని డోనా పౌలాలో జరిగిన సమ్రాట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. అదే ఆయన చివరి బహిరంగ ప్రదర్శనగా నిలిచింది.సినిమాలకు మాత్రమే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ నానా పటేకర్ చురుకుగా పాల్గొన్నారు. ముఖ్యంగా రైతులు, వ్యవసాయ సంక్షోభంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం చేయడంలో ఆయన ముందుండేవారు.

## 'హౌస్‌ఫుల్ 5'లో చివరిసారి..

ఇటీవల విడుదలైన కామెడీ థ్రిల్లర్ 'హౌస్‌ఫుల్ 5'లోనూ నానా పటేకర్ కీలక పాత్రలో కనిపించారు. దశాబ్దాల పాటు హిందీ, మరాఠీ సినిమాల్లో తన నటనతో ప్రేక్షకులను అలరించిన ఆయన ఆకస్మిక మరణం భారతీయ సినీ పరిశ్రమకు తీరని లోటుగా మారింది.తీవ్రమైన భావోద్వేగాలను కళ్లతోనే పలికించగల నటుడిగా, శక్తివంతమైన సంభాషణలను తనదైన శైలిలో పలికించే కళాకారుడిగా నానా పటేకర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన పోషించిన ఎన్నో పాత్రలు, పలికించిన సంభాషణలు ప్రేక్షకుల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి.

# పవన్ కళ్యాణ్ ఆశయాలే స్ఫూర్తిగా జనసేనలో యువత చేరికలు

### 21వ డివిజన్‌లో కిషోర్ గునుకుల విజయలక్ష్మి గునుకుల ఆధ్వర్యంలో ఘనంగా చేరికలు

నెల్లూరు జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు, ప్రజాసేవ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధతకు ఆకర్షితులై 21వ డివిజన్ పరిధిలోని పాత 16వ డివిజన్, గుర్రాలమడుగు సంఘం, రాంజీనగర్ ప్రాంతానికి చెందిన పవన్ కళ్యాణ్ అభిమానులు, యువత జనసేన పార్టీలో చేరారు.జనసేన పార్టీ నాయకులు కిషోర్ గునుకుల, విజయలక్ష్మి గునుకుల ఆధ్వర్యంలో స్థానిక 21వ డివిజన్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఈ చేరికల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి ముందు రాంజీనగర్ 7వ లైన్‌లోని కిషోర్ గునుకుల నివాసం నుంచి చిల్డ్రన్స్ పార్క్ రోడ్ మీదుగా ముత్తుకూరు సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు బైక్‌లపై పాల్గొనడంతో పాటు డీజే కార్యక్రమంతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. అనంతరం ర్యాలీ సభా ప్రాంగణానికి చేరుకుంది.ఈ సందర్భంగా విజయలక్ష్మి గునుకుల నూతనంగా పార్టీలో చేరిన వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కిషోర్ గునుకుల మాట్లాడుతూ..." పవన్ కళ్యాణ్ ని దశాబ్దాలుగా అభిమానిస్తూ, ఆయన ఆశయాలు మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలను నమ్మి క్రాంతి, సుమంత్ తదితరులు ఈరోజు పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉంది. వృత్తి, వ్యాపారాల కారణంగా తమ తమ రంగాల్లో ఉంటూనే



అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న వీరంతా ఇకపై జనసేన పార్టీకి అండగా నిలవడం 21వ డివిజన్‌లో పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుంది.ఈరోజు జరిగిన ఈ చేరికలు రాబోయే స్థానిక సంస్థల, కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ఒక బలమైన నాంది అని భావిస్తున్నాం. రేపటి నుంచి డివిజన్‌లో ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పనిచేస్తాం.పవన్ కళ్యాణ్ గారి భావజాలాన్ని, ఆయన ఆశయాలను నమ్మే ప్రతి యువకుడు జనసేన పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామి కావాలి. యువత రాజకీయాల్లోకి రావాలి, ప్రజల కోసం పనిచేయాలి, పార్టీని బలోపేతం చేయాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి గడపను చేరుకుని కూటమి విజయానికి కృషి చేస్తాం.ఈరోజు క్రాంతి, సుమంత్‌తో పాటు యువత జనసేనలో చేరడం మాకు ఎంతో ఉత్సాహాన్ని, మరింత బలాన్ని ఇచ్చింది. వీరందరినీ జనసేన కుటుంబంలోకి హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం" అని కిషోర్ గునుకుల తెలిపారు.పార్టీలో చేరిన వారుక్రాంతి, సుమంత్, సందీప్, కల్యాణ్, సుజీత్, రాజేష్, మహేష్, శ్రీకాంత్, వెంకీ, అప్పూ, వంశీ, అనిల్, శ్రీను తదితరులు జనసేన పార్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రశాంత్ గౌడ్, నాగేంద్ర బాబు, హేమచంద్ర యాదవ్, నరహరి, విశ్రాంత్, మహిళా నాయకులు విజయ, ప్రవల్లిక, కృష్ణవేణి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జెండర్, మానవ హక్కులపై ICFAI లా స్కూల్‌లో 2వ అంతర్జాతీయ సదస్సు

### 100కు పైగా పరిశోధనా పత్రాల సమర్పణ -- IIULER గోవా, NUALS కొచ్చితో Mo --Women 6.0' పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్, అక్టోబర్ 9, 2026: (ప్రజాబలం ప్రతినిధి ):ICFAI Foundation for Higher Education (IFHE), హైదరాబాద్‌కు చెందిన ICFAI Law Schoolలోని Centre for Excellence in Gender Studies ఆధ్వర్యంలో జెండర్ మరియు మానవ హక్కులపై 2వ అంతర్జాతీయ సదస్సు అక్టోబర్ 8, 9 తేదీల్లో ×ఫీఎజు మెయిన్ క్యాంపస్, దొంతనపల్లిలో విజయవంతంగా





నిర్వహించారు.రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సుకు భారత్‌తో పాటు విదేశాల నుంచి విద్యావేత్తలు, పరిశోధకులు, న్యాయ నిపుణులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు హాజరయ్యారు. లింగ సమానత్వం, మానవ హక్కులు, సామాజిక న్యాయం, న్యాయాన్ని పొందే హక్కు వంటి సమకాలీన అంశాలపై విస్తృత చర్చలు జరిగాయి. వివిధ ప్రముఖ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు చెందిన పరిశోధకులు 100కు పైగా పరిశోధనా పత్రాలను సమర్పించారు.

సదస్సు ప్రారంభ కార్యక్రమంలో ప్రొఫెసర్ (డా.) విజేందర్ కుమార్, డైరెక్టర్ జనరల్, ICFAI Law School, IFHE, చీఫ్ ప్యాట్రన్ వ్యాఖ్యలు చేశారు. ప్రొఫెసర్ (డా.) ఎస్. విజయలక్ష్మి, రిజిస్ట్రార్, ×ఫీఎజు, ప్రత్యేక ప్రసంగం చేయగా, ప్రొఫెసర్ (డా.) ఎ. వినయ్ కుమార్, వైస్–చాన్సలర్, IFHE, అధ్యక్ష ప్రసంగం చేశారు.

ప్రొఫెసర్ (డా.) టోమో కవానే, Hiroshima University మరియు KOBE Overseas Business Centre, అంతర్జాతీయ దృక్పథంతో ప్రత్యేక అతిథి ప్రసంగం చేశారు. ప్రొఫెసర్ (డా.) జి. బి. రెడ్డి, వైస్–చాన్సలర్, National University of Advanced Legal Studies (NUALS), కొచ్చి, గౌరవ అతిథి ప్రసంగం చేయగా, ప్రొఫెసర్ (డా.) ఆర్. వెంకటరావు, వైస్–చాన్సలర్, Indian International University of Legal Education and Research (IIULER), గోవా, ప్రారంభోపన్యాసం చేశారు.

సదస్సులో లింగ ఆధారిత హింస, ట్రాన్స్‌జెండర్ హక్కులు, రుతుస్రావ ఆరోగ్యం, ప్రజనన న్యాయం, LGBTQIA+ హక్కులు, సాంకేతికత––గోప్యత, కార్పొరేట్ బాధ్యత, వాతావరణ మార్పు మరియు జెండర్ న్యాయం వంటి అంశాలపై అకడమిక్ సెషన్లు నిర్వహించారు.

ట్రాన్స్‌జెండర్ హక్కుల కార్యకర్త శ్రీమతి వైజయంతి వసంత మొగిలి ట్రాన్స్‌జెండర్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, సమానత్వం, గౌరవం, గుర్తింపు మరియు న్యాయాన్ని పొందడంపై ప్రసంగించారు. డా. సోఫీ డోహెర్టీ, Durham University, UK, రుతుస్రావ ఆరోగ్యం మరియు మానవ హక్కులపై, డా. ఫర్జానా ఖాన్, My Choices Foundation, గృహ హింసపై ప్రసంగించారు.

## రెండు కీలక MoUలు

అకడమిక్ మరియు పరిశోధనా సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ప్రొఫెసర్ (డా.) విజేందర్ కుమార్ ఆధ్వర్యంలో రెండు కీలక అవగాహన ఒప్పందాలు కుదిరాయి.

మొదటి MoU ICFAI Law School, IFHE--IIULER, Goa మధ్య కుదిరింది. దీని ద్వారా అకడమిక్ ఎక్స్ఛేంజ్, సంయుక్త పరిశోధన, విద్యార్థులు మరియు అధ్యాపకులకు అవకాశాలు కల్పించనున్నారు.

రెండవ వీశీఖ ICFAI Law School, IFHE--NUALS, Kochi మధ్య కుదిరింది. న్యాయ విద్య, పరిశోధన, అకడమిక్ సహకారం మరియు సంయుక్త కార్యక్రమాలను బలోపేతం చేయడం దీని ప్రధాన ఉద్దేశ్యం.

## Women 6.0' పోస్టర్ ఆవిష్కరణ

సదస్సులో ప్రొఫెసర్ (డా.) ఎస్. విజయలక్ష్మి మరియు ప్రొఫెసర్ (డా.) విజేందర్ కుమార్ సంయుక్తంగా »International Conference on Women 6.0' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సు 2026 డిసెంబర్ 9, 10, 11 తేదీల్లో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం ద్వారా SDG--5, మహిళా సాధికారత, లింగ సమానత్వం, మానవ హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలపై మరింత విస్తృతమైన అకడమిక్ చర్చలకు వేదిక కల్పించనున్నారు.

సదస్సును డా. ఆస్తా శ్రీవాస్తవ, కోఆర్డినేటర్, Centre for Excellence in Gender Studies, IFHE, సమన్వయం చేశారు. ఆమె కృతజ్ఞతలు తెలిపారు.సదస్సు విజయవంతంగా ముగియడంతో ICFAI Law School లింగ న్యాయం, మానవ హక్కులు, సమ్మిళిత అభివృద్ధి మరియు హక్కుల ఆధారిత న్యాయ విద్యను ప్రోత్సహించడంలో తన నిబద్ధతను మరోసారి చాటింది.

# పరిశుభ్రమైన పట్టణమే లక్ష్యం..

### పారిశుద్ధ్యంపై చైర్మన్ పుల్కం రాజు ప్రత్యేక దృష్టి
### 26వ వార్డులో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనుల పరిశీలన
### పట్టణ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత.. నిరంతర పర్యవేక్షణకు అధికారులకు ఆదేశాలు

ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ – 07 వేములవాడ పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా 26వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మామిండ్ల అమర్ష లక్ష్మి రాజాంతో కలిసి నిర్వహిస్తున్న సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీలు, ప్రధాన రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.



ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించేందుకు మున్సిపల్ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని చైర్మన్ పేర్కొన్నారు. ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపాలిటీ స్వచ్ఛ ఆటోలకు అందించాలని కోరారు.మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మన పట్టణం పరిశుభ్రంగా ఉంటుంది" అని పుల్కం రాజు అన్నారు. ప్రజలు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దవచ్చని ఆయన తెలిపారు.పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ క్షేత్రస్థాయిలో పనులను స్వయంగా పరిశీలిస్తున్న చైర్మన్ పుల్కం రాజును పలువురు అభినందించారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించేందుకు మున్సిపల్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో బంగ్లాదేశ్‌ను పునరావృతం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందా?

## ప్రశ్నించిన బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి మరియు తెలంగాణ మీడియా ఇన్‌చార్జ్ ఎన్. వి. సుభాష్

హైదరాబాద్, అక్టోబర్ 8: రాజ్యాంగ సంస్థల బయట నిరసనల ద్వారా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను కోరుతూ, పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో కనిపించినటువంటి వీధి రాజకీయ అస్థిరతను భారత్‌లో పునరావృతం చేయడానికి కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షం ప్రయత్నిస్తోందా అని తెలంగాణ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి మీడియా ఇన్‌చార్జ్ ఎన్. వి. సుభాష్ ప్రశ్నించారు.??



రాజకీయ విభేదాలను పరిష్కరించుకోవడానికి కాంగ్రెస్ పార్లమెంటు కంటే ఎక్కువగా వీధులనే ఎంచుకుంటోందని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివాదాన్ని ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా ప్రచారంగా మార్చడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రకటనలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత నిరసనలను బంగ్లాదేశ్‌లో కనిపించిన రాజకీయ అస్థిరతతో సుభాష్ పోల్చారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంగ్లాదేశ్ తరహా వీధి నిరసనలు జరిగే అవకాశం ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన ప్రస్తావించారు.

"వ్యవసాయ చట్టాలు, సీఏఏ వంటి అంశాలపై వీధి నిరసనలు చేపట్టేందుకు గతంలో ప్రయత్నించిన కాంగ్రెస్, ఇప్పుడు తన దృష్టిని ఎన్నికల సంఘం వైపు మళ్లించినట్లు కనిపిస్తోంది. తమ ఆందోళనలను వ్యక్తం చేయడానికి పార్లమెంటును, స్థిరపడిన రాజ్యాంగ యంత్రాంగాలను ఉపయోగించుకోవడానికి బదులుగా, ప్రతిపక్షం రాజకీయ వివాదాలను వీధుల్లోకి తీసుకువస్తోంది," అని సుభాష్ అన్నారు.

సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ నేతృత్వంలోని ప్రతిపక్ష పార్టీలు న్యూఢిల్లీలో నిరసనలు చేపట్టిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 6, 7 తేదీలలో జరిగిన ఈ నిరసనల సందర్భంగా రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకున్నారు.

ఈ విషయం సుప్రీంకోర్టులో ఉన్నప్పటికీ, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని రాజకీయంగా పెంచి పోషిస్తున్నారని సుభాష్ ఆరోపించారు.

"సుప్రీంకోర్టు సంబంధిత రికార్డులను కోరి, ఈ విషయాన్ని పరిశీలిస్తోంది. వీధుల్లో రాజకీయ తీర్పును సృష్టించే ప్రయత్నం చేయడానికి బదులుగా, న్యాయ ప్రక్రియ దాని దారిలో సాగనివ్వడమే సరైన మార్గం," అని ఆయన అన్నారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) సందర్భంగా ఫారం 6 చుట్టూ నెలకొన్న వివాదంపై సుభాష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలు సుప్రీంకోర్టు పరిశీలనలను తమకు అనుకూలంగా ఎంపిక చేసుకుని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. ఫారం 6 యొక్క సవరించిన ప్రతిని తాము ఆమోదించలేదని, ఏవైనా మార్పులు జరిగాయా మరియు ఎవరు చేశారనేది నిర్ధారించడానికి రికార్డులను కోరినట్లు కోర్టు స్పష్టం చేసింది. అదే సమయంలో, చట్టబద్ధమైన ఫారం 6నే మార్చారన్న ఆరోపణను ఎన్నికల సంఘం ఖండించింది.

"సుప్రీంకోర్టే స్వయంగా రికార్డులను పరిశీలిస్తుంటే, న్యాయ ప్రక్రియ పూర్తికాకముందే కాంగ్రెస్ సీఈసీని దోషిగా ఎందుకు ప్రకటించడానికి ప్రయత్నిస్తోంది? పత్రాలే మాట్లాడనివ్వండి, కోర్టు నిర్ణయించనివ్వండి," అని సుభాష్ అన్నారు.

సీఈసీపై ఆరోపించిన తప్పులకు ఆయన పాల్పడలేదని సుప్రీంకోర్టు చివరికి తేల్చితే, కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలు బహిరంగంగా క్షమాపణ చెబుతాయా అని ఆయన ప్రశ్నించారు.

"తీర్పు తమ ఆరోపణలకు వ్యతిరేకంగా వస్తే కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు దానిని అంగీకరిస్తాయా? లేక న్యాయవ్యవస్థను కూడా ప్రశ్నిస్తాయా?" అని ఆయన అడిగారు.

రాజకీయ, మీడియా దృష్టిని ఆకర్షించడమే ప్రతిపక్షాల వీధి ఆందోళనల లక్ష్యమని సుభాష్ ఆరోపించారు.

"ఒక ప్రతిపక్ష పార్టీ ఏదైనా నిర్ణయంతో లేదా ప్రక్రియతో విభేదించిన ప్రతిసారీ రాజ్యాంగ సంస్థలను రాజకీయ యుద్ధభూములుగా మార్చలేము. చర్చించడానికి పార్లమెంట్, తమ విధులను నిర్వర్తించడానికి రాజ్యాంగ అధికార యంత్రాంగాలు, వివాదాలను పరిష్కరించడానికి న్యాయవ్యవస్థ ఉన్నాయి. ప్రతి విభేదాన్ని వీధుల్లోకి తీసుకురావడం ఈ సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది," అని ఆయన అన్నారు.

ఆయన ప్రకారం, నిరసనలకు మీడియాలోని కొన్ని వర్గాలు అసమానమైన రాజకీయ ప్రాధాన్యతను ఇస్తున్నాయని కూడా ఆయన విమర్శించారు.

"పరస్పర విరుద్ధమైన వాదనలను భారత ప్రజలు స్వయంగా పరిశీలించుకోగలరు. రాజకీయ నినాదాలు, వీధి నాటకాలు, పదేపదే చేసే ఆరోపణలు పత్రరూప సాక్ష్యాలకు లేదా న్యాయపరమైన తీర్పులకు ప్రత్యామ్నాయం కాలేవు," అని సుభాష్ అన్నారు.

తప్పులు జరిగినట్లు కాంగ్రెస్ వద్ద సాక్ష్యాలు ఉంటే, వాటిని సరైన రాజ్యాంగ వేదిక ముందు ఉంచి, వాస్తవాలను నిర్ధారించే ప్రక్రియకు అవకాశం ఇవ్వాలని బీజేపీ అధికార ప్రతినిధి అభిప్రాయపడ్డారు.

"కాంగ్రెస్ ముందున్న ప్రశ్న చాలా సులభం: తుది తీర్పులు దాని ఆరోపణలకు మద్దతు ఇవ్వకపోతే, అది రాజ్యాంగ ప్రక్రియను గౌరవిస్తుందా? దేశం మొత్తం గమనిస్తోంది," అని సుభాష్ అన్నారు.

# ఓటరు జాబితాల ఖచ్చితత్వం తోనే విశ్వసనీయతకు పునాది

**(హెచ్.ప్రతాప్)**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన రాజ్యాంగ హక్కు. ఆ హక్కు సక్రమంగా వినియోగించబడాలంటే ఓటరు జాబితాలు ఖచ్చితమైనవి, తాజావి, పారదర్శకమైనవి కావాలి. ఇటీవల తెలంగాణలో ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై విస్తృత చర్చ జరుగుతోంది. వివిధ ప్రాంతాల్లో ఓటర్ల వివరాల పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ, దరఖాస్తుల పరిశీలన వంటి అంశాలు ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ పరిణామాలు ఎన్నికల నిర్వహణలో ఖచ్చితత్వం ఎంత ముఖ్యమో మరోసారి గుర్తు చేస్తున్నాయి.

అయితే ఈ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా ప్రజాస్వామ్య బలోపేతం కోణంలో చూడడం అవసరం. ప్రతి ఎన్నిక స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా జరగాలంటే ఓటరు జాబితాలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండాలి. మరణించిన వ్యక్తుల పేర్లు తొలగించడం, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను సవరించడం, కొత్తగా అర్హత పొందిన యువతను చేర్చడం వంటి చర్యలు ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను పెంచుతాయి.

ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకం. చాలా మంది తమ పేర్లు జాబితాలో ఉన్నాయా లేదా, చిరునామా వివరాలు సరిగ్గా నమోదయ్యాయా అనే విషయాలను ఎన్నికల సమయానికి మాత్రమే పరిశీలిస్తారు. దీనివల్ల చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. అందువల్ల ఎన్నికల సంఘం నిర్వహించే సవరణ కార్యక్రమాల సమయంలో ప్రతి పౌరుడు స్వయంగా తన వివరాలను ధృవీకరించుకోవడం బాధ్యతగా భావించాలి.

గణాంకాల పరంగా చూస్తే, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఓటరు జాబితాల నిర్వహణ నిరంతర ప్రక్రియగా కొనసాగుతోంది. తెలంగాణలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సుమారు 3.3 కోట్ల నమోదిత ఓటర్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 4.1 కోట్ల మంది ఓటర్లు నమోదయ్యారు. ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో కొత్త యువ ఓటర్లు జాబితాలో చేరుతుండగా, మరణాలు, నివాస మార్పులు, పునరావృత నమోదుల కారణంగా వేలాది పేర్లు సవరించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమాలు ఎన్నికల వ్యవస్థ నాణ్యతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అర్హులైన ప్రతి పౌరుడు జాబితాలో ఉండేలా, అనర్హ నమోదులు తొలగించేలా ఎన్నికల అధికారులు నిరంతరం చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు కూడా తమ వివరాలను సకాలంలో ధృవీకరించుకోవడం ద్వారా ఈ ప్రక్రియ విజయవంతానికి తోడ్పడగలరు.

సాంకేతికత అభివృద్ధి చెందిన ఈ కాలంలో డిజిటల్ వేదికల ద్వారా ఓటరు వివరాల పరిశీలన, దరఖాస్తుల సమర్పణ, సవరణల నమోదును సులభతరం చేయడం జరిగింది. దీని వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు సైతం తక్కువ సమయంలో సేవలను పొందగలుగుతున్నారు. అయితే అదే సమయంలో తప్పుడు సమాచారం, అపోహలు వ్యాప్తి చెందే అవకాశమూ ఉంటుంది. కాబట్టి ప్రజలు అధికారిక సమాచారం ఆధారంగానే స్పందించడం అవసరం.

ఏ ఎన్నికల వ్యవస్థ బలంగా ఉండాలన్నా దానికి ఆధారం ఖచ్చితమైన ఓటరు జాబితాలే. ఓటు వేయడానికి అర్హత ఉన్న ప్రతి పౌరుడు జాబితాలో ఉండటం, అర్హత లేని నమోదులను సకాలంలో సవరించడం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి అవసరం. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను వివాదాల దృష్టితో కాకుండా ప్రజాస్వామ్య నాణ్యతను మెరుగుపరిచే అవకాశంగా చూడాలి. పారదర్శకత, ఖచ్చితత్వం, ప్రజల సహకారం ఈ మూడు కలిస్తేనే ఎన్నికల వ్యవస్థపై విశ్వాసం మరింత బలపడుతుంది. అదే సమర్థవంతమైన ప్రజాస్వామ్యానికి నిజమైన పునాది.

# ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.... ప్రైవేటు వాహనాలను ఢీ కొట్టిన ఇసుక లారీ...

**. ఇద్దరు సిఆర్పిఎఫ్ జవాన్ల మృతి**

**మరో ఇద్దరికి తీవ్ర గాయాలు పలువురు పరిస్థితి విషమం.**





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 08 గోవిందరావుపేట్** గోవిందరావుపేట్‌పస్రా ,తాడ్వాయి మండలాల మధ్య అటవీ ప్రాంతంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఇసుక లారీ పోలీసు వాహనాన్ని, ప్రైవేట్ కారును ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో ఇద్దరు సిఆర్పిఎఫ్ జవాన్ అక్కడికక్కడే మృతి చెందగా, కారులో హనుమకొండకు వెళ్తున్న రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. తెలిసిన వివరాల ప్రకారం.. ఏటూరునాగారం మండల కేంద్రం నుంచి ఐదుగురు సీఆర్పీఎఫ్ జవాన్లు పోలీసు వాహనంలో ములుగు వైపు వస్తున్నారు. అదే సమయంలో ములుగు నుంచి ఏటూరునాగారం వైపు వేగంగా వెళ్తున్న ఇసుక లారీ పసర, తాడ్వాయి మండలాల మధ్య అటవీ ప్రాంతంలో ఎదురుగా వస్తున్న పోలీసు వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న మరో ప్రైవేట్ కారును కూడా ఇసుక లారీ ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో ప్రైవేట్ కారు ఇసుక లారీ కిందకు దూసుకుపోగా, పోలీసు వాహనం అదుపుతప్పి అటవీ ప్రాంతంలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో కరీంనగర్ జిల్లాకు చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ మొగునూరి రమాకాంత్ అక్కడికక్కడే మృతి చెందారు. మరో జవాన్లు గిరీష్ కుమార్, ప్రేమ్ ప్రకాష్, రంజాన్ ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రైవేట్ కారులో ప్రయాణిస్తున్న ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన సయ్యద్ సఫియాకు కూడా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉద్యమవీరుడు దాసు సురేష్ కు గవర్నర్ కోటాలో యం.యల్.సి గా అవకాశం కల్పించాలి

## బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బొమ్మ నరేందర్ నేత

హైద్రాబాద్ అక్టోబర్ 8:బీసీ రాజ్యాధికార సమితి ఫౌండర్ గా గత15 సంవత్సరాల నుండి చేనేత కార్మికులు, సామాజికంగా వెనుక బడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఉద్యమవీరుడు దాసు సురేష్ కు గవర్నర్ కోటాలో యం.యల్.సి కల్పించాలని సికింద్రాబాద్ పద్మశాలి సంఘం సలహాదారులు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బొమ్మ నరేందర్ నేత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.



బీసీల పితామహుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జాతీయ బీసీ కన్వీనర్ గా ఓబీసీ కి సమన్వయ కర్త గా ఐక్య కూటమి కి ఇన్చార్జిగా

చేనేత వర్గాల ఆత్మ గౌరవం కోసం పోరాటం చేస్తూ అటు ప్రభుత్వానికి ఇటు చేనేత కార్మికుల కు వారధిగా కొనసాగుతూ వీవర్స్ డెవలప్మెంట్ ఫౌండేషన్ తో ఎంతో మంది చేనేత కార్మికుల కోసం దాసుసురేశ్ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు నరేందర్ పేర్కొన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద అనేక ఉద్యమాలు, మరియు ఇందిరా పార్క్ వద్ద గత రాష్ట్రం స్పందించి చనిపోయిన కుటుంబాలకు రు5 లక్షల భీమా సౌకర్యం, పిల్లల చదువులకు ఆదుకోవడం రెండు గదుల ఇల్లు, వితంతు ఫించన్ ఏర్పాటు కై కృషి పద్మశాలి ముద్దుబిడ్డ దాసు సురేష్ కు గవర్నర్ కోటాలో యం. యల్.సి కల్పించాలి లని నరేందర్ కోరారు.

# బస్సు భవన్ ముందు వికలాంగుల ధర్నా




హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వికలాంగులు బస్సు భవన్ ముందు ధర్నాకు దిగారు. ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వికలాంగులకు ప్రజా రవాణా ఎంతో కీలకమని, వివిధ పనులు, వైద్య సేవలు, విద్య, ఉపాధి కోసం వారు తరచూ ఆర్టీసీ బస్సులపై ఆధారపడుతున్నారని నిరసనకారులు పేర్కొన్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ఉందని వారు అన్నారు. ఈ సందర్భంగా వికలాంగులు పెద్ద సంఖ్యలో బస్సు భవన్ వద్దకు చేరుకుని తమ డిమాండ్లకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ వెంటనే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయాలని కోరారు. వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా జాప్యం చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా నేపథ్యంలో బస్సు భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. నిరసనకు అనుమతి లేదంటూ వికలాంగులను అక్కడి నుంచి తరలించేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో కొంతసేపు పోలీసులు, నిరసనకారుల మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని వికలాంగులు స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని, తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# ఉన్నత ఉద్యోగాన్ని వదలి పేదల కోసం జీవితాన్ని త్యాగం చేసిన బహుజన యోధుడు కాన్షీరామ్

## అక్టోబర్ 9న కాన్షీరామ్ వర్ధంతి సందర్భంగా...



హైద్రాబాద్ అక్టోబర్ 8:సామాజీక అంతరాల్ని... పీడనలను... దోపిడీని ... మనువాద రాజకీయాలను అంతమొందించడానికి ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాన్ని ....తల్లిదండ్రులను, కుటుంబం... వికాసవంతమైన జీవితాన్ని, పదవులను వదిలిన అభినవ బుద్ధుడు కాన్షీరామ్. మూడున్నరవేల సంవత్సరాల ముందు తల్లిదండ్రులను, భార్యబిడ్డలను, రాజ్యాన్ని సకాల సాకార్యాలను వదిలి దేశ సంచారం చేసిన గౌతమ బుద్ధుని లాగా కాన్షీరామ్ ది కూడా మహోన్నతమైన చరిత్ర. అక్టోబర్ 9 కాన్షీరామ్ వర్ధంతి. సంప్రదాయ రాజకీయాలను మలుపు తిప్పిన ధీరుడు, మనువాద భావజాలాన్ని.... కుటిల రాజకీయాల మెడలు వంచిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనల్ని... ఆశయాలను ఆచరణలో చూపించిన బహుజన నాయకుడు కాన్షీరామ్. పంజాబ్ రాష్ట్రంలోని రోపార్ జిల్లాలో ఖావాజ్ పూర్ గ్రామంలో మార్చి 15, 1934లో హరిసింగ్, బిషన్ సింగ్ కౌర్ దంపతులకు జన్మించిన మొదటి మగబిడ్డ కాన్షీరామ్. కాన్షీరామ్ చిన్నతనం నుంచే సంప్రదాయ వ్యతిరేక వైఖరి, సిక్కు సంప్రదాయాల ప్రకారం పెంచాల్సిన జుట్టును కత్తిరించుకున్నారు. తన రోజు వారీ ఖర్చుల కోసం తల్లిదండ్రులపై ఆధారపడకుండా చిన్న చిన్న పనులు చేసి సంపాదించుకున్నాడు. రోపార్ లో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసిన కాన్షీరామ్కు డెహ్రాడూన్ లోని భారతీయ సర్వే విభాగంలో ట్రైనీ అధికారిగా ఉద్యోగం వచ్చింది. అదే సమయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మరణించడం.

ఆయన మరణంతో దళిత ఉద్యోగులంతా దుఖసారంలో మునిగిపోవడం చూసి కాన్షీరామ్ అంబేద్కర్ గురించి తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగింది. అదే విభాగంలోని సహ ఉద్యోగి శ్రీగైనీ ద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి లోతైన విషయాలను మొట్టమొదటి సారిగా తెలుసుకున్నారు. అదే సమయంలో రక్షణ పరిశోధనా శాఖలో పోటీ పరీక్షలు రాసి పూనాలోని డిఫెన్సు లేబరేటరీలో సైంటిఫిక్ అధికారిగా చేరాడు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రభుత్వ సెలవు దినాలను ప్రకటిస్తూ క్యాలండర్ ప్రచురిస్తుంది. ఆ సంప్రదాయం ఇప్పుడు కూడా ఉంది. అయితే 1963లో ప్రభుత్వం ప్రకటించిన సెలవు దినాలలో ప్రతి సంవత్సరం ప్రకటించే సెలవు దినాలైన డాక్టర్ అంబేద్కర్ జయతి, బుద్ధ జయంతి రద్దు చేయచేసి క్యాలెండర్ను ప్రచురించారు. ఆ సెలవు దినాలకు బదులుగా బాలగంగాధర్ తిలక్ జయంతి, దీపావళికి అదనంగా ఒక రోజు కలిపి సెలవులు ప్రకటించారు. క్యాలెండర్ విషయంలో అధికారుల వివక్షాపూరిత చర్య పట్ల షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన ఉద్యోగులు, అధికారులు ఎంతో బాధ పడినా అవమాన పడినా ఎవరూ కూడా బయటపడి ఎదురించలేదు. మాట్లాడలేదు, కానీ నాల్గవ తరగతి ఉద్యోగి అయిన 'దీనా బానా' బహిరంగంగా వ్యతిరేకించాడు. దీంతో అధికారులు అతన్ని ఉద్యోగం నుంచి భర్తరఫ్ చేశారు. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన కాన్షీరామ్ దీనాబానా సంఘటనను జీర్ణించుకోలేకపోయాడు

దీనాబానాకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా నిలిచి పోరాడి తిరిగి అతని ఉద్యోగాన్ని కాపాడి అంబేద్కర్, బుద్ధ జయంతి సెలవులను కూడి తిరిగి సాధించాడు. అదే విధంగా మరో సంఘటన కాన్షీరామ్ను అంబేద్కర్ ఆలోచన విధానం వైపు వెళ్లేలా చేసింది. అన్ని అర్హతలు ఉన్నా ఓ దళిత మహిళను ఉద్యోగంలో చేర్చుకోకుండా వివక్షా పూరితంగా వేధిస్తున్న అధికారుల తీరుపై తిరుగుబాటు జెండా ఎగుర వేశాడు.

అసహనం కోల్పోయి సంబంధిత అధికారిపై కాన్షీరామ్ చేయిచేసుకున్నాడు. ఈ రెండు సంఘటనలు కాన్షీరామ్ జీవితాన్ని మలుపు తిపాయి. సాంఘీక అసమానతలకు వ్యతిరేకంగా సమతా రాజ్యస్థాపనకు పూలే, అంబేద్కర్ కన్న కలల్ని సాకారం చేయడం కోసం దీర్ఘకాలిక ప్రణాళికలతో రంగంలోకి దిగాడు కాన్షీరామ్. సమాజంలో మైనార్టీలుగా ఉన్న 15శాతం అగ్రకులాలు, 85 శాతంగా ఉన్న బదుగు బలహీన కులాలను ఏకం చేసి రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాడు. బహుజనుల బతుకులను మార్చాలంటే దీర్ఘకాలిక ఉద్యమం అవసరం అని నిర్ధారించుకున్న కాన్షీరామ్ తల్లిదండ్రులకు సుదీర్ఘరమైన ఉత్తరం రాసి తాను బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం.... ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయించుకొని ఇకమీదట ఇల్లు, కుటుంబం వదిలేస్తున్నాననీ ప్రకటించారు. ఆ నిర్ణయం మీద కఠినంగా నిలబడిన కాన్షీరామ్ 1983 లో తండ్రి మరణించినా అంత్యక్రియలకు ఇంటి వైపు వెళ్లలేదు. 1964లో ఉన్నత ఉద్యోగాన్ని వదిలేసిన కాన్షీరామ్ మిత్రులు మనోహర్ అటే, డికె ఖపార్డే, శ్రీగైనీ, తంబాఖే, మధపరిహార్, భీమ్రావు దళాళ్ వంటి వారితో కలిసి పూనా

కేంద్రంగా మహారాష్ట్ర అంతటా ఉద్యోగులను కలుసుకుంటూ తిరగడం ప్రారంభించాడు. ఎంతో మంది ఎన్ని విధాలా కామెంట్లు, విమర్శలు చేసినా పట్టించుకోకుండా తిరిగాడు. 1965 నుంచి 1971 వరకు రిపబ్లికన్ పార్టీ పునర్నిర్మాణం కోసం నిర్విరామంగా కృషి చేశారు. బామ్ సెఫ్ ఉద్యమాన్ని విస్తరించటంలో భాగంగా 1979లో ఢిల్లీలో అంబేద్కరిజం పునరుజ్జీవనం పొంది మనగలుగుతుందా అనే అంశం మీద సెమినార్లు నిర్వహించి చర్చలేవనెత్తారు. 1980లో అంబేద్కర్ మేళా రథయాత్ర ద్వారా దాదాపు 9 రాష్ట్రాల్లో 34 పట్టణాల్లో విస్తతంగా సిద్ధాంత ప్రచారం చేశాడు. 1982లో పరిమిత రాజకీయ కార్యచరణలో భాగంగా హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో డీఎస్-4 ద్వారా ఏకంగా 42మంది అభ్యర్థులను బరిలో దించారు. మొత్తం పోలైన ఓట్లలో 1.19శాతం ఓట్లను సాధించి డీఎస్-4 అభ్యర్థులు సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ (ఎస్) వంటి జాతీయ పార్టీల కన్నా ఎక్కువ ఓట్లు సాధించి తమ ఉనికి చాటుకున్నారు.

హర్యానా ఎన్నికల తర్వాత మన ఓటు మనకే వేసుకోవాలనీ, మన టికెట్

మనమే ఇచ్చుకోవాలనీ వచ్చిన చైతన్యం స్పృహను ఆచరణ రూపంలోకి

మార్చాలని కాన్షీరాం నిర్ణయించారు. రాజకీయ పార్టీ ఆవశ్యకతను

గుర్తించి కాన్షీరామ్ బామ్సెఫ్, డీఎస్-4 కార్యకర్తలు, వివిధ ప్రజా

సంఘాలు, అభిమానుల సమక్షంలో 1984 ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్

అంబేద్కర్ జయంతి రోజు 'బహుజన్ సమాజ్ పార్టీ'ని ఏర్పాటు చేశారు.

బహుజన సమాజ్ పార్టీ రూపొందించిన నినాదాలు అగ్రకుల పాలక

వర్గాల పార్టీల్లో భయాన్ని.. బహుజన సమాజ్



కార్యకర్తల్లో ఉత్తేజాన్ని

నింపాయి.' సంసద్ ఛలో అప్నేపైరోంపర్ ఛలో' (పార్లమెంటుకునడు.

నీకాళ్ల మీద నువ్వునడు). ఓటు హమారా, రాజ్ తుమారా, నహీచలేగా, నహిచలేగా (ఓట్లు మావి, సీట్లు మీవా-ఇకపై చెల్లదు, ఇకపై చెల్లదు) 'బాబా తేరా మిషన్ అధూరా కాన్షీరామ్ కరేగాపూరా ' (బాబా నీవు వదిలి వెళ్లిన కర్తవ్య స్ఫూర్తి కాన్షీరామ్ చేస్తాడు పూర్తి) జో జమీన్ సర్కారీహై ఓ జమీన్ హమారీ హై (ఏ భూమి ప్రభుత్వందో ఆభూమి మనదే) వంటి చైతన్య పూరిత నినాదాలు... అక్షరం తెలియని బహుజన సమాజంలో పదునైన ఆయుధాలుగా నిలిచి ప్రజల్లో చైతన్యాన్ని ...పాలక వర్గాల్లో అలజడులను సృష్టింపజేశాడు కాన్షీరామ్. ఎవరెంత మందో వారి కంత వాటా అన్న సిద్ధాంతాన్ని ఆచరణాత్మకంగా ... ప్రయోగాత్మకంగా నిరూపించిన వ్యక్తి కాన్షీరామ్. బహుజన రాజ్యాన్ని భారత దేశం మొత్తం సాకారం చేయడం కోసం తన ఆఖరి క్షణం వరకు పరితపించిన గొప్పయోధుడు కాన్షీరామ్. అర్ధాంతరంగా అనారోగ్యానికి గురైనాడు. లక్నోలో 2003 ఆగస్టు 25న ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చివరిగా కాన్షీరామ్ అనారోగ్యంతో బాధపడుతూ కూడా కార్యకర్తల సహకారంతో వేదికపైకి వచ్చి సందేశం ఇచ్చాడు. ఆ సభలో కాన్షీరామ్ మాట్లాడుతూ మనువాద వ్యవస్థను మార్చి సమకాలీన భారత దేశంలో బహుజనుల ఆత్మగౌవరం.... సమానత్వం... సమధర్మం కోసం మహాత్మాజ్యోతిభా పూలే, సాహుమహరాజ్, పెరియార్, నారాయణగురు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నిరంతరం కృషి చేశారని వారి జీవితం సరిపోలేదన్నారు. నేను ఈ సమాజాన్ని మార్చటానికి నా జీవిత కాలమంతా మీ ముందు ఉండి కృషి చేశాను...నా జీవితం సరిపోలేదు.

కానీ మీ అందరిని తయారు చేశాను, మీరే ఈ ఉద్యమవారసులు, మీ మీదే ఈ బాధ్యత ఉంచుతున్నాను... ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదిరించి ముందుకే వెళ్లండి అంటూ సందేశం ఇచ్చారు కాన్షీరామ్. రెండున్నర సంవత్సరాల పాటు వైద్యనిపుణుల పర్యవేక్షణలో చికిత్సపొందుతూ కోమాలేనే గడిపారు. కోల్పోయిన హక్కులను బహుజన సమాజం కోసం తిరిగి సాధించడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత మనవాతా మూర్తి కాన్షీరామ్ 2006 అక్టోబర్ 9 రాత్రి ఈ లోకాన్ని విడిచి వెళ్లారు.

ఇ. చంద్రశేఖర్ సీనియర్ జర్నలిస్ట్. 98488 22333.

## బహుజన యోధుడు కాన్షీరామ్

## బట్టిపాటి రాజశేఖర్ సీనియర్ జర్నలిస్ట్

హైద్రాబాద్ అక్టోబర్ 8:సామాజీక అంతరాలు , దోపిడీ , మనువాద రాజకీయాలను అంతమొందించడానికి జీవితాంతం పోరాడిన యోధుడు...అభినవ బుద్ధుడు కాన్షీరామ్.

ఉన్నతమైన ఆశయం కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని , కుటుంబాన్ని, విలాసవంతమైన జీవితాన్ని త్యజించారు. గౌతమ బుద్ధుని లాగానే బహుజన నాయకుడు కాన్షీరామ్ ది కూడా మహోన్నతమైన చరిత్ర. సాంప్రదాయ రాజకీయాల్లో మనువాద భావజాలం , కుటిల రాజకీయాల మెడలు వంచిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనల్ని... ఆశయాలను కాన్షీరామ్ఆచరణలో చూపించారు.

పంజాబ్ రాష్ట్రంలోని రోపార్ జిల్లాలో ఖావాజ్ పూర్ గ్రామంలో మార్చి 15, 1934లో హరిసింగ్, బిషన్ సింగ్ కౌర్ దంపతులకు జన్మించిన మొదటి మగబిడ్డ కాన్షీరామ్. చిన్నతనం నుంచే కాన్షీరామ్ ది

సంప్రదాయ వ్యతిరేక వైఖరి. సిక్కు సంప్రదాయాల ప్రకారం.. పెంచాల్సిన జుట్టును కత్తిరించుకున్నారు. తన రోజు వారీ ఖర్చుల కోసం తల్లిదండ్రులపై ఆధారపడకుండా చిన్న చిన్న పనులు చేసి సంపాదించుకునేవారు. రోపార్ లో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసిన కాన్షీరామ్ కు డెహ్రాడూన్ లోని భారతీయ సర్వే విభాగంలో ట్రైనీ అధికారిగా ఉద్యోగం వచ్చింది. అదే సమయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కన్నుమూశారు. దేశంలో

దళిత ఉద్యోగులంతా తమ ఇంటి పెద్దను కోల్పోయినట్టు దుఖ సాగరంలో మునిగిపోవడం చూసి కాన్షీరామ్ చలించిపోయారు. అంబేద్కర్ గురించి తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగింది. అదే విభాగంలోని సహ ఉద్యోగి శ్రీగైనీ ద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి లోతైన విషయాలను మొట్టమొదటి సారిగా తెలుసుకున్నారు. అదే సమయంలో రక్షణ పరిశోధనా శాఖలో పోటీ పరీక్షలు రాసి పూనాలోని డిఫెన్సు లేబరేటరీలో సైంటిఫిక్ అధికారిగా చేరాడు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రకటించినట్టే 1963లో కూడా వార్షిక క్యాలండర్ ను ప్రచురించింది. (ఆ సంప్రదాయం ఇప్పుడు కూడా ఉంది.) అయితే,గతం నుంచి అమలులో ఉన్న డాక్టర్ అంబేద్కర్ జయతి, బుద్ధ జయంతి ప్రస్తావన లేకుండానే క్యాలెండర్ ను కేంద్ర ప్రభుత్వం ప్రచురించింది. వాటికి బదులుగా బాలగంగాధర్ తిలక్ జయంతి, దీపావళికి అదనంగా ఒక రోజు కలిపి సెలవులు ప్రకటించారు. క్యాలెండర్ విషయంలో అధికారుల వివక్షపూరిత చర్య పట్ల షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన ఉద్యోగులు, అధికారులు ఎంతో బాధ పడ్డారు. కానీ, ఎవరూ కూడా బయటపడి ఎదురించలేదు, మాట్లాడలేదు. నాల్గవ తరగతి ఉద్యోగి అయిన 'దీనా బానా' బహిరంగంగా వ్యతిరేకించాడు. దీంతో అధికారులు అతన్ని ఉద్యోగం నుంచి భర్తరఫ్ చేశారు. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన కాన్షీరామ్ జీర్ణించుకోలేకపోయాడు

దీనాబానాకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా నిలిచి..కేంద్రంపై పోరాడి తిరిగి అతని ఉద్యోగాన్ని సాధించాడు. అంబేద్కర్, బుద్ధ జయంతి సెలవులను మళ్ళీ అధికారికంగా అమలుచేయించటంలో కాన్షీరామ్ సఫలీకృతులయ్యారు.

అంబేద్కర్ ఆలోచన విధానంపై ఇంకా లోతుగా అధ్యయనం చేస్తున్న సమయంలో కాన్షీరామ్

మరో ఉద్యమం ఎత్తుకోవాల్సి వచ్చింది.

చేసింది. అన్ని అర్హతలు ఉన్నా... ఓ దళిత మహిళను ఉద్యోగంలో చేర్చుకోకుండా వివక్ష పూరితంగా వేధిస్తున్న అధికారుల తీరుపై తిరుగుబాటు జెండా ఎగుర వేశాడు. ఈ క్రమంలోనే సహనం కోల్పోయి సంబంధిత అధికారిపై కాన్షీరామ్ చేయిచేసుకున్నాడు. ఈ రెండు సంఘటనలు కాన్షీరామ్ జీవితాన్ని మలుపు తిప్పాయి. సాంఘీక అసమానతలకు వ్యతిరేకంగా సమానత్వ రాజ్యస్థాపనకు పూలే, అంబేద్కర్ కన్న కలల్ని సాకారం చేయడం కోసం దీర్ఘకాలిక ప్రణాళికలతో రంగంలోకి దిగాడు కాన్షీరామ్. సమాజంలోని 15శాతం అగ్రకులాలు, 85 శాతంగా ఉన్న బదుగు బలహీన వర్గాలను ఏకం చేసి రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాడు. బహుజనుల బతుకులను మార్చాలంటే దీర్ఘకాలిక ఉద్యమం అవసరం అని నిర్ధారించుకున్న కాన్షీరామ్.. తల్లిదండ్రులకు సుదీర్ఘరమైన ఉత్తరం రాసి తాను బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం.... ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయించుకొని ఇకమీదట ఇల్లు, కుటుంబం వదిలేస్తున్నాననీ ప్రకటించారు. ఆ నిర్ణయం మీద కఠినంగా నిలబడిన కాన్షీరామ్ 1983 లో తండ్రి మరణించినా అంత్యక్రియలకు ఇంటి వైపు వెళ్లలేదు. 1964లో ఉన్నత ఉద్యోగాన్ని వదిలేసిన కాన్షీరామ్.. మిత్రులు మనోహర్ అటే, డికె ఖపార్డే, శ్రీగైనీ, తంబాఖే, మధపరిహార్, భీమ్రావు దళాళ్ వంటి వారితో కలిసి పూనాకేంద్రంగా మహారాష్ట్ర అంతటా పర్యటించారు.సామాజిక రుగ్మతలను ఎత్తిచూపుతూ ఉద్యోగులను ఏకంజూ చేసేందుకు కృషిచేశారు. 1965 నుంచి 1971 వరకు రిపబ్లికన్ పార్టీ పునర్నిర్మాణం కోసం నిర్విరామంగా కృషి చేశారు. బామ్ సెఫ్ ఉద్యమాన్ని విస్తరించటంలో భాగంగా 1979లో ఢిల్లీలో అంబేద్కరిజం - మనుగడ అనే అంశం మీద సెమినార్లు నిర్వహించి చర్చలేవనెత్తారు. 1980లో అంబేద్కర్ మేళా రథయాత్ర ద్వారా దాదాపు 9 రాష్ట్రాల్లో 34 పట్టణాల్లో విస్తతంగా బౌద్ధ సిద్ధాంత ప్రచారం చేశాడు. 1982లో పరిమిత రాజకీయ కార్యచరణలో భాగంగా హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో డీఎస్-4 ద్వారా ఏకంగా 42మంది అభ్యర్థులను బరిలో దించారు. మొత్తం పోలైన ఓట్లలో 1.19శాతం ఓట్లను సాధించి డీఎస్-4 అభ్యర్థులు సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ (ఎస్) వంటి జాతీయ పార్టీల కన్నా ఎక్కువ ఓట్లు సాధించి తమ ఉనికి చాటుకున్నారు.

హర్యానా ఎన్నికల తర్వాత.. మన ఓటు మనకే వేసుకోవాలనీ, మన టికెట్

మనమే ఇచ్చుకోవాలని వచ్చిన చైతన్య స్పృహను ఆచరణ రూపంలోకి

మార్చాలని కాన్షీరాం నిర్ణయించారు. రాజకీయ పార్టీ ఆవశ్యకతను

గుర్తించిన కాన్షీరామ్... బామ్సెఫ్, డీఎస్-4 కార్యకర్తలు, వివిధ ప్రజా

సంఘాలు, అభిమానుల సమక్షంలో 1984 ఏప్రిల్ 14 డాక్టర్ బీఆర్

అంబేద్కర్ జయంతి రోజున 'బహుజన్ సమాజ్ పార్టీ'ని ఏర్పాటు చేశారు.

బహుజన సమాజ్ పార్టీ రూపొందించిన నినాదాలు అగ్రకుల పాలక

వర్గాల పార్టీల్లో భయాన్ని.. బహుజన సమాజ్ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని

నింపాయి.' సంసద్ ఛలో అప్నేపైరోంపర్ ఛలో' (పార్లమెంటుకునడు.

నీకాళ్ల మీద నువ్వునడు). ఓటు హమారా, రాజ్ తుమారా, నహీచలేగా, నహిచలేగా (ఓట్లు మావి, సీట్లు మీవా-ఇకపై చెల్లదు, ఇకపై చెల్లదు) 'బాబా తేరా మిషన్ అధూరా కాన్షీరామ్ కరేగాపూరా ' (బాబా నీవు వదిలి వెళ్లిన కర్తవ్య స్ఫూర్తి కాన్షీరామ్ చేస్తాడు పూర్తి) జో జమీన్ సర్కారీహై ఓ జమీన్ హమారీ హై (ఏ భూమి ప్రభుత్వందో ఆభూమి మనదే) వంటి చైతన్య పూరిత నినాదాలు... అక్షరం తెలియని బహుజన సమాజంలో పదునైన ఆయుధాలుగా నిలిచిహ సృష్టింపజేశాడు. ఎవరెంత మందో వారి కంత వాటా అన్న సిద్ధాంతాన్ని ఆచరణాత్మకంగా ... ప్రయోగాత్మకంగా నిరూపించిన వ్యక్తి కాన్షీరామ్. బహుజన రాజ్యాన్ని భారత దేశం మొత్తం సాకారం చేయడం కోసం తన ఆఖరి క్షణం వరకు పరితపించిన గొప్పయోధుడు కాన్షీరామ్. అర్ధాంతరంగా అనారోగ్యానికి గురైన ఆయన... లక్నోలో 2003 ఆగస్టు 25న ఏర్పాటు చేసిన బహిరంగ సభలో

కార్యకర్తల సహకారంతో వేదికపైకి వచ్చి

చివరిగా మాట్లాడారు. "మనువాద వ్యవస్థను మార్చి.. సమకాలీన భారత దేశంలో బహుజనుల ఆత్మగౌవరం, సమానత్వం... సమధర్మం కోసం మహాత్మాజ్యోతిభా పూలే, సాహుమహరాజ్, పెరియార్, నారాయణగురు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్



నిరంతరం కృషి చేసినా, వారి జీవితం సరిపోలేదన్నారు. సమాజాన్ని మార్చటానికి నా జీవిత కాలమంతా మీ ముందు ఉండి కృషి చేశాను...నా జీవితమూ సరిపోలేదు.

కానీ మీ అందరిని తయారు చేశాను, మీరే ఈ ఉద్యమవారసులు, మీ మీదే ఈ బాధ్యత ఉంచుతున్నాను... ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదిరించి ముందుకే వెళ్లండి" అంటూ సందేశం ఇచ్చారు కాన్షీరామ్. రెండున్నర సంవత్సరాల పాటు వైద్యనిపుణుల పర్యవేక్షణలో చికిత్సపొందుతూ కోమాలేనే గడిపారు. బహుజన సమాజం కోల్పోయిన హక్కులను

సాధించడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత మనవాతా మూర్తి కాన్షీరామ్ . 2006 అక్టోబర్ 9 రాత్రి పొద్దుపోయాక కాన్షీరామ్ +

కన్నుమూశారు.

బట్టిపాటి రాజశేఖర్
సీనియర్ జర్నలిస్ట్
వైస్ ప్రెసిడెంట్
టి డబ్ల్యూ జె ఎఫ్
9849777354

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన అమరుడు దొడ్డ కృష్ణయ్య.

## ఆశయాల వారధి అభివృద్ధి సారథి కామ్రేడ్ దొడ్డ కృష్ణయ్య ఆయన ఆశయాలను ఆచరణలో కొనసాగిస్తున్న దొడ్డ శ్రీనివాసరావు.

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం అక్టోబర్ 08:**పేదలు,బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టాలను ఆకళింపు చేసుకుని, వారి అభ్యున్నతే ధ్యేయంగా జీవితాంతం ప్రజా ఉద్యమాల్లో ముందుండి పోరాడిన అమరజీవి కామ్రేడ్ దొడ్డ కృష్ణయ్య ఆశయాలు నేటికీ ప్రజలకు స్పూర్తిదాయకమని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు.




అన్నారుగూడెం స్వగ్రామంలో బుధవారం నిర్వహించిన కామ్రేడ్ దొడ్డ కృష్ణయ్య 33వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని




మాట్లాడారు.మూడు దశాబ్దాలకు పైగా కాలం గడిచినా దొడ్డ కృష్ణయ్యను ప్రజలు గుండెల్లో నిలుపుకోవడం ఆయన ప్రజల కోసం చేసిన సేవలకు నిదర్శనమన్నారు.ఈ సందర్భంగా సభకు తరలివచ్చిన అశేష జనవాహినే ఆయనపై ప్రజలకు ఉన్న అభిమానానికి ప్రత్యక్ష సాక్ష్యమని పేర్కొన్నారు.ప్రజల కష్టాలే తన కర్తవ్యంగా భావించిన నేత.నమ్ముకున్న సిద్ధాంతం కోసం అలుపెరగని పోరాటం సాగిస్తూ,సీపీఎం కార్యకర్తగా వివిధ హోదాల్లో పనిచేసిన దొడ్డ కృష్ణయ్య ప్రజలకు అండగా నిలిచారని సండ్ర వెంకట వీరయ్య అన్నారు.ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి,పేదల పక్షాన నిలబడటమే తన రాజకీయ బాధ్యతగా భావించిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు

నిజమైన ప్రజాపాలనకు నిబద్ధతతో కూడిన నాయకత్వం అవసరమని నమ్మిన దొడ్డ కృష్ణయ్య,తన జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేశారని కొనియాడారు.తండ్రి ఆశయాలకు, అన్న స్ఫూర్తికి ప్రతిరూపంగా దొడ్డ శ్రీనివాసరావు.దివంగత నేత అమరజీవి దొడ్డ కృష్ణయ్య ఆశయాలను భుజాన వేసుకుని,ఆయన చూపిన ప్రజా సేవా మార్గంలో ముందుకు సాగుతున్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రజా జీవితంలో ప్రత్యేక ముద్ర వేస్తున్నారని సండ్ర వెంకట వీరయ్య అన్నారు.

తండ్రి అందించిన ఆశయాలను,అన్న దొడ్డ కృష్ణయ్య చూపిన ప్రజా సేవా స్ఫూర్తిని తన రాజకీయ ప్రస్థానానికి మార్గదర్శకంగా చేసుకుని దొడ్డ శ్రీనివాసరావు ప్రజల మధ్య నిరంతరం ఉంటున్నారని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం,ప్రజలకు అందుబాటులో ఉండటం ఆయన రాజకీయ జీవితంలో ప్రధాన లక్షణంగా నిలిచిందన్నారు.

ఆశయమే ఆచరణగా,ప్రజా సేవే లక్ష్యంగా.దొడ్డ కృష్ణయ్య ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా వాటిని ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని భావిస్తూ దొడ్డ శ్రీనివాసరావు ముందుకు సాగుతున్నారని సండ్ర వెంకట వీరయ్య అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా,తన మొక్కవోని దీక్షతో ప్రజా జీవితంలో కొనసాగుతున్నారని తెలిపారు.ముందుగా అమర జీవి కామ్రేడ్ దొడ్డ కృష్ణయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దొడ్డ కృష్ణయ్య అమరహై అని నినాదాలు చేశారు.

దొడ్డ కృష్ణయ్య ఆశయాలకు వారసుడిగా,ప్రజా సేవా ప్రస్థానానికి కొనసాగింపుగా దొడ్డ శ్రీనివాసరావు నిలుస్తున్నారని అన్నారు.తండ్రి దీవెనలు,అన్న ఆశయాలు,ప్రజల నమ్మకాన్ని తనకు బలంగా చేసుకుని మరింత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్తున్నారని పేర్కొన్నారు.33 ఏళ్లుగా దొడ్డ కృష్ణయ్య జ్ఞాపకాలను గుండెల్లో పదిలంగా ఉంచుకున్న అన్నారుగూడెం ప్రజలు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న దొడ్డ శ్రీనివాసరావుకు అండగా నిలవడం ఈ వర్ధంతి సభ ప్రత్యేకతగా నిలిచిందని సండ్ర వెంకట వీరయ్య అన్నారు.అనంతరం ప్రభుత్వ వైఫల్యాలపై ఆయన ధ్వజమెత్తారు. అభివృద్ధి ఊసే లేదు, ఏ ఒక్క హామీని నెరవేర్చలేక పోయారు,హామీలు విషయం అడిగితే అరెస్టులు పోలీస్ కేసులు,నిర్బంధాలు పూర్తిగా విఫలమైన ప్రభుత్వమని ఆయన ఎద్దేవ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,స్థానిక సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్,వార్డు మెంబర్స్,బాలపేట మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, జొన్నలగడ్డ కిరణ్ బాబు,దగ్గుల శ్రీనివాసరెడ్డి,ఉప సర్పంచ్ లు శనక్కాయల సత్యనారాయణ, ఇంజం కృష్ణార్జునరావు, మాజీ ఉప సర్పంచ్ దిరిశాల నరసింహ రావు,మాజీ ఎంపీటీసీ ఆదూరి వెంకటేశ్వర్లు, యువజన నాయకులు ఎస్ ఎస్ రెడ్డి, సంఘసాని శ్రీను, వనిగండ్ల అశోక్,కొమ్మినేని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు..




**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 8:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై అవగాహన, మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.

సత్తుపల్లి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సమక్షంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ ఐఏఎస్ చేతుల మీదుగా స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను ఆవిష్కరించారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ పుస్తకాలు ఉపయోగపడేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.విద్యార్థులు ఆంగ్ల భాషను సులభంగా నేర్చుకోవడంతో పాటు దైనందిన జీవితంలో ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఈ పుస్తకాలు దోహదపడతాయని కార్యక్రమంలో పేర్కొన్నారు.కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో అజయ్ యాదవ్, తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, కాంగ్రెస్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై మహిళ హత్య

పల్నాడు పిడుగురాళ్ళ పట్టణ నడిరోడ్డుపై మహిళ హత్యకు గురయింది. .. అచ్చంపేట మండలం వేల్పూరు గ్రామం నుండి తమ్మిశెట్టి.సుజాత(35)పిడుగురాళ్ళ పట్టణ శివారులోని ఆదర్శకాలనీలోని చుట్టాల ఇంటికి వెళ్ళెందుకు పోలీస్ స్టేషన్ ఎదుట ఆటో ఎక్కుతున్న సమయంలో హత్య జరిగింది. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బత్తుల గోవిందు అనే వ్యక్తి మహిళపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. అతికిరాతకంగా కత్తితో దాడి చేయడంతో ఆ మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అడ్డు వచ్చిన దేవళ్ళ పార్వతమ్మపై కూడా దాడి చేసి పారిపోవడానికి ప్రయత్నించిన నిందితుడుని పిడుగురాళ్ల పోలీసులు పట్టుకున్నారు.

# మర్పల్లి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోవాలికోశీశట్ పల్లి మన్నె సుధాకర్ యాదవ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 8(ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండలం అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలనీ కోశీశట్ పల్లి మన్నే సుధాకర్ యాదవ్,పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఓటరు నమోదు, అవగాహన కార్యక్రమం గురించిమాట్లాడారుహైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను పట్టభద్రుల ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు.పట్టభద్రుల నియోజకవర్గ ఓటరుగా నమోదుకు ఎన్నికల నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారు ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సాధారణంగా సంబంధిత అర్హత తేదీకి కనీసం మూడు సంవత్సరాల ముందు డిగ్రీ లేదా సమానమైన అర్హత పొందిన వారు సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసితులై ఉంటే పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో నమోదు చేసుకునే అర్హత కలిగి ఉంటారని అన్నారు .మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులను గుర్తించి, వారికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు పట్టభద్రుడు ఓటరు నమోదుకు దూరం కాకుండా గ్రామాల వారీగా ప్రత్యేక దృష్టి పెట్టి యువత నమోదు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలోసారించాల నీ ఓటర్ నమోదు అభ్యర్థి 31 జనవరి 2023 పట్టభద్రులై ఉండాలి అని బి ఆర్ ఎస్, నాయకుడు మన్నె సుధాకర్ యాదవ్,సూచించారు.

# రాహుల్‌గాంధీ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో



**జహీరాబాద్, అక్టోబర్ 8 ప్రజా బలం ప్రతినిధి:** ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ జహీరాబాద్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారి-161పై ధర్నా చేపట్టారు. రాస్తారోకోతో జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ రాజీనామా చేయాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాములు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, మాజీ కార్యదర్శి మల్లికార్జున్, జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్‌రెడ్డి, రవీందర్ చౌహాన్, నరేష్ బబ్లూ, అసెంబ్లీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ధర్మ నాయక్, మండల అధ్యక్షులు కిరణ్‌కుమార్ గౌడ్, రాఘవేందర్ తదితరులతో పాటు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మీరు ఇచ్చిన వివరాలను ఈనాడు శైలిలో, వార్తా భాషలో కాస్త కుదించి ఇలా మార్చవచ్చు: రూ.18 లక్షలతో డ్రైనేజీ పనులకు శ్రీకారం



**జహీరాబాద్, అక్టోబర్ 8 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో రూ.18 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, స్థానిక కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పనులు పూర్తయితే మురుగునీరు సాఫీగా ప్రవహించి రోడ్లపై నీరు నిలిచే సమస్య, దుర్వాసన, దోమల వ్యాప్తి తగ్గుతాయని పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడవద్దని, నిర్దేశిత ప్రమాణాల మేరకు పనులు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి చైర్మన్ సూచించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వెంకటేష్, సిబ్బంది, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఛలో లోక్ భవన్ ర్యాలీ

ఓట్ల సవరణ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారంటూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఇచ్చిన 'సేవ్ డెమోక్రసీ' పిలుపులో భాగంగా టీపీసీసీ ఆధ్వర్యంలో 'చలో లోక్ భవన్ (రాజ్ భవన్)' ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జూపల్లి కృష్ణారావు, వివేవెంకట్ స్వామి, అజారుద్దీన్ , వాకాటి శ్రీహరి, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖాబ్రస్తాన్ స్థల సమస్యకు త్వరలో పరిష్కారం

## అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్న కలెక్టర్ దివాకర్

**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 8:** సత్తుపల్లి పట్టణంలోని వేంసూరు రోడ్డులో నీలాద్రి అర్బన్ పార్క్ సమీపంలో ఉన్న ఖాబ్రస్తాన్ స్థల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ ఐఏఎస్ హామీ ఇచ్చారు.



ఎన్నో ఏళ్లుగా అటవీ శాఖ అధికారులు, ముస్లిం సమాజం మధ్య కొనసాగుతున్న ఖాబ్రస్తాన్ భూమి వివాదాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు.

అనంతరం కలెక్టర్ దివాకర్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌తో కలిసి ఖాబ్రస్తాన్ స్థలాన్ని పరిశీలించారు. సమస్యపై సంబంధిత అధికారులతో చర్చించి, త్వరలోనే పరిష్కార మార్గం చూపుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దీంతో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం ముస్లిం సమాజంలో వ్యక్తమైంది.

ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో అజయ్ యాదవ్, తహసీల్దార్, ఎంపీడీవో, అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీలో అనుటెక్స్ లో సందడి చేసిన నిధి అగర్వాల్

## నిధి అగర్వాల్ చేతుల మీదుగా ప్రారంభం.. ఆకట్టుకునే ప్రారంభ ఆఫర్లు..

**కూకట్‌పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 08 :** కుటుంబ ఫ్యాషన్ విభాగంలో విశ్వసనీయ బ్రాండ్‌గా పేరొందిన అనుటెక్స్ కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1లో నూతన షోరూంను ఘనంగా ప్రారంభించింది. సినీ నటి నిధి అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షోరూంను ప్రారంభించారు.



1970లో ప్రారంభమైన అనుటెక్స్ ఐదు దశాబ్దాలకు పైగా నాణ్యత, విశ్వసనీయత, అందుబాటు ధరలకు ప్రాధాన్యమిస్తూ వినియోగదారుల ఆదరణ పొందుతోంది. కుటుంబంలోని ప్రతి ఒక్కరి అవసరాలకు అనుగుణంగా సంప్రదాయ దుస్తులు, పండుగల కలెక్షన్స్, రోజువారీ వస్త్రాలు తదితర విభాగాల్లో విస్తృత శ్రేణి దుస్తులను అందుబాటులో ఉంచినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం అనుటెక్స్ కుత్బుల్లాపూర్ పరిధిలోని కేపీహెచ్‌బీతో పాటు కొత్తపేట, అల్వాల్, మల్కాజిగిరి, ఉప్పల్, ఏఎస్ రావు నగర్, ఆర్‌సీ పురం, సుచిత్ర ప్రాంతాల్లో షోరూంలను నిర్వహిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్లు

లి ఒక చీర కొనుగోలు చేస్తే అదే ధర గల మరో చీర కేవలం రూ. 1కే

లి రూ. 4,999 విలువైన కొనుగోలుపై ఉచిత వెండి నాణెం

లి రూ. 7,999 విలువైన కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం

లి రూ. 1,499కు పైగా కొనుగోలుపై ఉచిత బహుమతులు

కస్టమర్ల నుంచి గత 56 ఏళ్లుగా అందుతున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపిన అనుటెక్స్ యాజమాన్యం, కేపీహెచ్‌బీ రోడ్ నంబర్ 1లోని నూతన షోరూంను సందర్శించి ప్రారంభోత్సవ వేడుకల్లో భాగస్వాములు కావాలని కోరింది. శ్రీనివాస్, నాగేష్, రాజశేఖర్ మాట్లాడుతూ అనుటెక్స్ మరింత విస్తరణ దిశగా ముందుకు సాగుతోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# మిత్రులతో కలిసి బహిర్గతానికి వెళ్లి కాలుజారి గోదావరిలో మునిగి మృతి చెందిన బాలుడు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 08 వాజేడు** వాజేడు మండలంలోని పూసూరు గ్రామానికి చెందిన కుమ్మరి హేమంత్ ఆరు సంవత్సరాలు ఈరోజు ఉదయం పూసూరు గోదావరి కి బహిర్గతానికి మిత్రులతో కలిసి వెళ్లి శుభ్రం చేసుకునే సమయంలో కాళ్లు జారి గోదావరి లో పడిపోవడం జరిగింది వెంటనే తోటి మిత్రుడు వారిని కాపాడే ప్రయత్నంలో విఫలం కావడంతో మిత్రుడు గోదావరిలో మునిగిపోవడం తోటి మిత్రుడు భయంతో తన తల్లిదండ్రులకు చెప్పకుండా భయంతో బిక్కు బిక్కు మంటూ ఉన్నాడు సమాచారం తెలియని తల్లిదండ్రులు పిల్లోడు గురించి వెతకడం ఎక్కడ కనబడకపోవడంతో ఈరోజు ఉదయం ఎవరితో వెళ్లారనే కోణంలో వెతకగా అదే గ్రామానికి చెందిన ఇంటి ముందు అబ్బాయి ఇద్దరు కలిసి బహిర్గతానికి వెళ్లినట్లు సమాచారం అందడంతో వెంటనే ఆ అబ్బాయిని ప్రశ్నించగా మీ అబ్బాయి గోదావరిలో మునిగిపోయాడు అని చెప్పడంతో ఆ ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయడంతో గోదావరిలో అబ్బాయి కోసం వెతికి అబ్బాయిని బయటికి తీశారు దీనిపై తోటి మిత్రుని విచారించగా ఇద్దరం కలిసి బహిర్గతానికి వెళ్లి శుభ్రం చేసుకునే క్రమంలో ఇలా జరిగిందని పోలీస్ వారికి తెలియజేశారు దీనితో  సామాజిక వైద్యశాలకు మృతుడి మృతదేహాన్ని మార్చురికి తరలించారు దీనితో పూసూరు గ్రామమంతా దుఃఖ సాగరంలో మునిగి తేలింది  దీనిపై స్థానిక వాజేడు ఎస్సై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పస్రాతాడ్వాయి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం.. జవాన్ మృతి

పస్రా?తాడ్వాయి ప్రధాన రహదారిపై అటవీశాఖ చెక్‌పోస్ట్ సమీపంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇసుక లారీ, సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టడంతో ఒక జవాన్ మృతి చెందగా, మరో ఇద్దరు జవాన్లు గాయపడినట్లు సమాచారం.ప్రమాదం జరిగిన సమయంలో అదే మార్గంలో పస్రా వైపు వెళ్తున్న మరో కారు కూడా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఇసుక లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని తెలుస్తోంది. అయితే ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా తెలియాల్సి ఉంది.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. మృతిచెందిన జవాన్ వివరాలు, క్షతగాత్రుల పరిస్థితిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# కన్నప్రేమ కరువైంది.. బాలానగర్‌లో నవజాత శిశువు రోడ్డుపాలు..






**కూకట్‌పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 08:** కని పెంచాల్సిన పేగు బంధమే తెగిపోయిందో లేక వెంటాడిన కఠిన పరిస్థితులే లొంగదీసుకున్నాయో గానీ, అప్పుడే కన్నుతెరిచిన నవజాత మగ శిశువును రోడ్డుపై పడేసిన అమానుష ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది.

స్థానికుల అప్రమత్తత.. పునర్జన్మ పొందిన పసికందు

బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బాలానగర్ వైన్స్ సమీపంలో ఓ కందువాలో చుట్టి ఉన్న పసికందు రోదిస్తూ ఆ దారిన వెళ్తున్న కొందరు స్థానిక యువకులకు కనిపించింది. నిశ్శబ్ద వాతావరణంలో చిన్నారి ఏడుపు విని దగ్గరకు వెళ్లిన ఆ యువకులు, దృశ్యాన్ని చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వేళపాళ లేని వేళ, ఏమాత్రం కాలయాపన చేయకుండా వెంటనే బాలానగర్ పోలీసులకు సమాచారం అందించారు. సకాలంలో వైద్యం.. ప్రాణాపాయం తప్పిన చిన్నారి సమాచారం అందుకున్న వెంటనే బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, డీఐ సక్రమ్ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన అధికారులు, శిశువును తక్షణమే బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చిన్నారికి అత్యవసర చికిత్స అందించి, నిరంతర పరిశీలనలో ఉంచారు. సకాలంలో ఆసుపత్రికి తీసుకురావడంతో ప్రాణాపాయం తప్పిందని, ప్రస్తుతం పాప ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందో లేదో వైద్యులు పర్యవేక్షిస్తున్నారు.

రంగంలోకి పోలీసులు.. సీసీటీవీల పరిశీలన..

పోలీసుల సహకారంతో వైద్యులు శిశువుని అమీర్పేట్ లోని శిశు విహార కు తరలించారు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. బాలానగర్ ప్రధాన రహదారిలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. శిశువును వదిలివెళ్లిన కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నవారు ఎవరు, ఈ నిర్దయ చర్యకు వెనుక ఉన్న కారణాలేమిటనే కోణంలో విచారణ జరుపుతున్నారు. పసికందును రోడ్డుపాలు చేసిన బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ నరేష్ రెడ్డి స్పష్టం చేశారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్...

## సత్తుపల్లిలో విద్యాసంస్థల్లో విస్తృతంగా ఓటు నమోదు అవగాహన

**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 8:** రానున్న ఖమ్మం--నల్గొండ--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా గ్రాడ్యుయేట్ ఓటు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని పలు విద్యాసంస్థలను సందర్శించి ఉపాధ్యాయులు, లెక్చరర్లను కలిసి అర్హులైన గ్రాడ్యుయేట్లు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.



మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి విద్యాసంస్థల్లో పర్యటించారు. అర్హత కలిగిన గ్రాడ్యుయేట్ ఓటర్లకు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.



ఈ సందర్భంగా కూసంపూడి మహేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు కీలకమని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

టీచర్లు, లెక్చరర్లు, ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ రంగ నిపుణులు, వైద్యులు, ఇంజినీర్లు, ఇతర అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి ఓటు నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

# కూకట్ పల్లి డిగ్రీ కాలేజీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**కూకట్ పల్లి(ప్రజాబలం) అక్టోబర్ 08:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్ పల్లిలో నేడు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. చందన.ఎన్ ముఖ్య అతిథిగా హాజరై,వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి పండుగలు విద్యార్థులలో ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థినులు చదువుతో పాటు సంస్కృతిని కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఎకనామిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డా. పద్మ ఆధ్వర్యంలో ఇతర మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆడిపాడారు. బతుకమ్మ విశిష్టత, మహిళా సాధికారతపై ఆమె వివరించారు. ఈ కార్య క్రమములో కూకట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఈ వేడుకల్లో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఢీ అంటే ఢీ..

## పదేళ్ల తర్వాత ఎన్నికల సందడి.. కూటముల మధ్య హోరాహోరీ ప్రచారం

**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 8:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పదేళ్ల తర్వాత జరుగుతున్న యూనియన్ ఎన్నికలతో ఆర్టీసీలో ఎన్నికల వేడి రాజుకుంది. పోలింగ్ సమయం దగ్గరపడటంతో వివిధ యూనియన్ల నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆర్టీసీలోని ఆరు యూనియన్లు మూడు చొప్పున రెండు కూటములుగా ఏర్పడి ఎన్నికల బరిలో నిలిచాయి.







ఒక కూటమిలో ఈయూ, టీఎంయూ, ఎన్ఎంయూ యూనియన్లు ఉండగా, మరో కూటమిలో టీఎంయూ, టిడబ్ల్యూయూ, ఎస్డబ్ల్యూఎఫ్, ఐఎన్టీయూసీ యూనియన్లు కలిసి జేఏసీగా ఏర్పడ్డాయి. మాజీ టీఎంయూ నేతలు అశ్వద్ధామరెడ్డి, థామస్‌రెడ్డి వేర్వేరు వర్గాలకు మద్దతు ఇవ్వడంతో ఎన్నికలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.




పోలింగ్

ఆర్టీసీ యూనియన్ ఎన్నికలు ఈ నెల 9న ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, మధిర, ఖమ్మం, ఇల్లందు, మణుగూరు, కొత్తగూడెం, భద్రాచలం డిపోల పరిధిలో మొత్తం 1,792 మంది డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, సూపర్‌వైజర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

డిపోల వారీగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి:

సత్తుపల్లి -- 296
మధిర -- 188
ఖమ్మం -- 423
ఇల్లందు -- 106
మణుగూరు -- 241
కొత్తగూడెం -- 176
భద్రాచలం -- 333

ప్రతి కార్మికుడు రీజినల్ గుర్తింపు సంఘానికి ఒక ఓటు, రాష్ట్రస్థాయి గుర్తింపు సంఘానికి మరో ఓటు వేయాల్సి ఉంటుంది. పోలింగ్ అనంతరం రీజినల్ స్థాయి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రీజినల్ స్థాయి ఫలితాలు అదే రోజు వెల్లడికానుండగా, రాష్ట్రస్థాయి గుర్తింపు సంఘం ఓట్ల లెక్కింపు ఈ నెల 17న జరగనుంది.

కార్మికుల ప్రధాన డిమాండ్లు

పదేళ్లుగా నిలిచిపోయిన ఎన్నికలు తిరిగి నిర్వహిస్తుండటంతో కార్మికుల్లో ఆసక్తి నెలకొంది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఉద్యోగులకు పే స్కేల్ అమలు, ఉద్యోగ భద్రత కల్పించడం వంటి అంశాలను ప్రధాన డిమాండ్లుగా యూనియన్లు ఎన్నికల ప్రచారంలో ప్రస్తావిస్తున్నాయి.

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రీజినల్ స్థాయి ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

# సేవా సంకల్ప అభియాన్‌లో సేవా కార్యక్రమాలు

## అంగన్వాడీ సిబ్బందికి సన్మానం.. స్వచ్ఛ భారత్, మొక్కలు నాటే కార్యక్రమాలు

**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 8:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



వేంసూరు మండల బీజేపీ అధ్యక్షుడు గొర్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నంబూరి రామలింగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా సేవా సంకల్ప అభియాన్‌ను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల్లో సేవా భావాన్ని మరింత పెంపొందించాలన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ సేవా ప్రస్థానం స్ఫూర్తితో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, బాలల సంక్షేమం, విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

అంగన్వాడీ సిబ్బందికి సన్మానం

కల్లూరుగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని నంబూరి రామలింగేశ్వరరావు సందర్శించారు. అక్కడ సేవలందిస్తున్న అంగన్వాడీ ఉపాధ్యాయులు, సిబ్బందిని సన్మానించారు. అనంతరం అంగన్వాడీ చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల ప్రాథమిక విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ ఉపాధ్యాయులు, సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి సన్మానించడం ద్వారా మరింత సేవా స్ఫూర్తిని పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు.

ఆలయ పరిసరాల్లో స్వచ్ఛ భారత్

అనంతరం కల్లూరుగూడెం గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పరిసరాలను శుభ్రపరిచారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు.

చిన్నారులతో మొక్కలు నాటింపు

అనంతరం అడచర్లపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి సిబ్బందిని సన్మానించారు. అంగన్వాడీ చిన్నారులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

చిన్నారులను చిన్న వయసు నుంచే పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేయడం ద్వారా భవిష్యత్ తరాల్లో ప్రకృతి పరిరక్షణపై బాధ్యతను పెంపొందించవచ్చని నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. నేడు నాటే ప్రతి మొక్క భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే విలువైన సంపదగా మారుతుందని పేర్కొన్నారు.

సేవా సంకల్ప అభియాన్ కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ప్రజలతో మమేకమై, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించే సామాజిక బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా కార్యదర్శి పాల సురేందర్‌రెడ్డి, జిల్లా ఆఫీస్ ఇన్‌చార్జ్ శ్రావణ్‌కుమార్, సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, దొడ్డపునేని కృష్ణయ్య, మా ఊరి రఘునాథరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకటరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కిన్నెర మహేష్, పంతంగి తిరుపతిరావు, తుమ్మూరు చంద్రమోహన్‌రెడ్డి, బీజేపీ జిల్లా పదాధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# త్రాగు నీరో రామచంద్రా ! అనే పరిస్తితి ఎదురుకోవాలీ



యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణా అధ్యక్షులు, దీ సిటీజన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక చైర్మన్ సీతారాం ధూళిపాల ఆధ్వర్యంలో తెలంగాణ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు అంజనేయులు, ఆరిఫ్, బద్రీనాథ్, పాతూరి శ్రీనివాస్, బలరాం, సి ఎస్ ఎన్ శర్మ, మహేష్, అజయ్, ప్రభాకర్ రెడ్డి, అనురాగ్ తదితరులు జల మండలి మేనేజింగ్ డైరెక్టర్ను మర్యాద పూర్వకముగా కలువడం జరిగిింది. సందర్భాను సారంగా ఇట్టి భేటీలో నీటి సరఫరా, సంరక్షణ, యూ.జీ.డీ మరియు ఎస్.టీ.పీ ల బలోపేతంపై చర్చలో భాగంగా రాష్ట్రంలో నీటి కొరత, వాతావరణ మార్పులు మరియు అనిశ్చిత వర్షపాత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మాట్లాడడం కొనసాగింది. అందుకు జల మండలీ ఏమ్ డీ అశోక్ రెడ్డి స్పందిస్తూ డిసెంబర్ 15వ తేదీ నుంచి సింగూర్ మరియు మంజీరా రిజర్వాయర్ల నుంచి నీటి లభ్యత తగ్గే అవకాశం మెండుగా ఉందని, ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రజలు తమ సాధారణ నీటి వినియోగాన్ని 25 శాతం తగ్గించి పొదుపుగా వాడుకొవాలని, ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేపడితే తీవ్రమైన తాగునీటి కొరతను అధిగమించ వచ్చని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే నీటిని అత్యంత పొదుపుగా వినియోగించడం అత్యవసరం అన్యదా త్రాగు నీరో రామచంద్రా ! అని ప్రజలు నీటి కట కట ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ప్రత్యేకముగా నీటి సరఫరాలో ఉన్న అసమానతలను గుర్తించి, సోర్స్, పైప్‌లైన్, ప్రెజర్, బల్క్ కనెక్షన్లు, లీకేజీలపై సమగ్ర ఆడిట్ నిర్వహించి సమాన పంపిణీకి చర్యలు తీసుకోవాలని. సాధారణ వినియోగంతో పోలిస్తే కనీసం 20 శాతం నీటిని ఆదా చేసే కుటుంబాలు, సంస్థలు, అపార్ట్‌మెంట్లు మరియు కాలనీలను ప్రోత్సహించే అవార్డుల పథకం ప్రారంభించాలని. తరచుగా జరుగుతున్న మురుగు నీటి ఓవర్‌ఫ్లోలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత యు జి డి వ్యవస్థ సామర్థ్యంపై సమగ్ర సాంకేతిక ఆడిట్ నిర్వహించి, అవసరమైన చోట్ల పైప్‌లైన్ల సామర్థ్యాన్ని పెంచాలని. రోడ్ల నిర్మాణం/విస్తరణను డిజైన్ చేసే దశలోనే సాంకేతికంగా అనుకూలమైన ప్రాంతాల్లో రన్ ఆఫ్ నీటిని సేకరించి భూగర్భ జలాలను రీచార్జ్ చేసే బోర్‌హోల్స్ రీచార్జ్ నిర్మాణాలను ఏర్పాటు చేయాలని. నిర్మాణంలో ఉన్న గేటెడ్ కమ్యూనిటీలు మరియు హై-రైజ్ ప్రాజెక్టుల నుంచి శుద్ధి చేయని మురుగునీరు బయటకు వెళ్లకుండా తగిన కంట్రోల్ డిస్చార్జ్ విధానం అమలు చేయాలని సలహా ఇచ్చిన మేర తెలంగాణ ప్రజల నీటి భద్రత, నీటి సంరక్షణ మరియు మెరుగైన పట్టణ పారిశుద్ధ్యానికి జలమండలి నిర్మాణాత్మకంగా సహకరించడానికి సిద్ధంగా ఉందని అధికారులు స్పందించడమైనది.

గతంలో కొలమానం లేకుండా వేసిన నీటి బిల్లులుపై తెలంగాణ రాష్ట్ర అత్యుత్తమ న్యాయ స్థానం తీర్పు కొరకు వేచి చూడాల్సిందే అని సీతారాం దూళిపాల ఈ సందర్భంగా తెలియజేశారు.

# లోయోలా పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**08 అక్టోబర్ 2026 హనుమకొండ (ప్రజాబలం ప్రతినిధి):** హనుమకొండ కేయూసీ రోడ్డులోని లోయోలా పబ్లిక్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.



విద్యార్థినులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినుల ఆటపాటలతో పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పూల ప్రాధాన్యత గురించి ఉపాధ్యాయులు వివరించారు.

విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, పండుగలను అందరూ కలిసి ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ సర్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరికొకరు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆటో డ్రైవర్ అదృశ్యం



**జహీరాబాద్, అక్టోబరు 8 ప్రజాబలం ప్రతినిధి:** మొగుడంపల్లి మండలం మన్నాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మున్నూరు శ్రీనివాస్ (49) అదృశ్యమైనట్లు చిరాగ్‌పల్లి ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 7న మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కిరాయికి ఆటో నడపడానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన శ్రీనివాస్ తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. ఆయన భార్య మున్నూరు మహాదేవి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. అదృశ్యమైన వ్యక్తి ఛామనఛాయ రంగు కలిగి, ప్యాంటు, షర్టు ధరించి ఉంటారని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్ 8712661849, ఎస్సై 8712656766 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com